


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 19-04-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 190 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భారత్ సౌర్యానికి ఎదురులేదు

- ఉద్రిక్తతలు తగ్గించండి
- జేకేలో రెండుమూడు జిల్లాల్లోనే ఉగ్రవాదం
- కాళ్ల బేరానికి వచ్చిన పాకిస్తాన్



గాంధీనగర్/ హైదరాబాద్ : గుజరాత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్ ప్రస్తుత పరిస్థితి గురించి ప్రస్తావించారు. భారత్ సౌర్యానికి ఎదురు లేదు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గాలంటూ భారత్‌ను పాకిస్థాన్ బహిరంగంగా వేడుకోవాల్సి వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యా నించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో గురు వారం గుజరాత్‌లోని అమ్రేలీలో పర్యటిస్తున్న ఆయన ఈ సందర్భంగా బీజేపీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ.. బాలాకోట్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత వైమానిక దళం దాడులు చేసిన అనంతరం పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేసిన ప్రకటనపై ఈ విధంగా తరువాయి 2లో..

## ముగిసిన రెండో దశ పోలింగ్

### లోక్‌సభ ఎన్నికలు 2019 .. 95 నియోజకవర్గాల్లో ఎన్నికల పరిణామాలు

### ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రెండో విడత పోలింగ్ ముగిసింది. మొత్తం 11 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 1611 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు తప్ప మిగతా చోట్ల అంతా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బెంగాల్‌లోని రాయ్‌గంజ్ నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. కొందరు అల్లరి మూకలు పోలింగ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. మరోవైపు రాయ్‌గంజ్ సీపీఎం అభ్యర్థి వాహనాన్ని టీఎంసీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఇక ఇండిపెండెంట్ అభ్యర్థిగా మాండ్య నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న సుమలత అంబరీష్ వర్గీయులు జేడీఎస్ అభ్యర్థి నిఖిల్ గౌడ వర్గీయుల మధ్య వాగ్వాదం జరగడంతో పోలింగ్ కొంత సేపు నిలిచిపోయింది.

**ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం**

అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, జమ్ముకశ్మీర్, కర్నాటక, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిషా, పుదుచ్చేరి, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో కొన్ని లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ ముగిసింది . ఇక తమిళనాడులోని 39 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరిగింది. వేలూరులో ఎన్నిక రద్దుకాగా త్రిపుర తూర్పు స్థానం శాంత్రభద్రతల కారణంగా వాయిదా వేసింది ఎన్నికల సంఘం. అస్సాంలో 5 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. కరీంగంజ్, సిల్చార్, అటానమస్ డిస్ట్రిక్ట్, మంగళదోయ్,నవగాంగ్ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇక బీహార్‌లో ఐదు స్థానాలకు పోలింగ్ జరిగింది. (కృష్ణగంజ్, కతిహార్, పూర్ణియా, భగల్‌పూర్, బంకా), మావోయిస్టు ప్రభావిత రాష్ట్రం చత్తీస్‌ఘడ్లో 3 స్థానాలు(రాజ్‌నంద్ గావ్, మహాసముంద్, కంకేర్)లకు పోలింగ్ తరువాయి 2లో..

## 120కి పైగా సీట్లు ఖాయం

**సర్వేలు, క్షేత్రస్థాయి సమాచారం మేరకు .. 22న పార్టీ అభ్యర్థులతో భేటీ**
**ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**



అమరావతి: తెలుగుదేశం పార్టీకి 120కి పైగా సీట్లు రావడం ఖాయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అన్ని రకాల సర్వేలు, క్షేత్రస్థాయి సమాచారం తీసుకున్నాకే... ఈ మాట చెబుతున్నానని సీఎం అన్నారు. గురువారం టీడీపీ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరితో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిం చారు. 175 మంది అసెంబ్లీ అభ్యర్థులు... 25 మంది లోక్‌సభ అభ్యర్థులు ఈనెల 22న సమావేశానికి రావాలని ఆదేశించారు. కాగా ఈనెల 23 నుంచి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి తరువాయి 2లో..

## ఏపీలో మూడు జిల్లాలకు పిడుగు హెచ్చరిక



విజయవాడ: గుంటూరు, నెల్లూరు, కడప జిల్లాలకు ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ పిడుగు హెచ్చరిక జారీ చేశారు. గుంటూరు జిల్లా దుర్గి, వెల్దుర్తి, మాచెర్ల, గురజాల, రెంటచింతలతో పాటు నెల్లూరు జిల్లా రాపూర్, దక్కిలి, కడప జిల్లా టి-సుండుపల్లె, చిట్వేల్, వీరబల్లి, రాజంపేట మండలాల పరిసర ప్రాంతాల్లో తరువాయి 2లో..

## ప్రధానికి పోటీగా వారణాసి నుంచి ప్రియాంక!



లఖ్‌నవూ: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (యూపీ తూర్పు విభాగం)గా బాధ్యతలు చేపట్టి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు ప్రియాంక గాంధీ వాద్రా. ఆమె రాక సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందని కాంగ్రెస్ నేతలు విశ్వాసంగా ఉన్నారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో ఆమె ప్రధాని మోదీపై వారణాసి నుంచి పోటీ చేస్తారని గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. దీనిపై స్పష్టత మాత్రం రావట్లేదు. అయితే ఈ విషయాన్ని ఇప్పుడప్పుడే చెప్పనంటూ సస్పెన్స్‌ను కొనసాగిస్తున్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ.

రాహుల్ గాంధీ ఇటీవల ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ సందర్భంగా వారణాసి నుంచి ప్రియాంక గాంధీని పోటీకి నిలబెడతారా అంటూ మీడియా ప్రతినిధి రాహుల్‌ను ప్రశ్నించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ.. ఈ విషయంలో మిమ్మల్ని సస్పెన్స్‌లోనే ఉంచుతాను. సస్పెన్స్ అనేది ఎప్పుడూ చెడ్డ విషయం కాదు అని చెప్పారు. అంటే ఈ తరువాయి 2లో..

## మానవ మృగాలను కఠినంగా శిక్షించాల్సిందే

- ఇటువంటి దారుణం జరగడం విచారకరం
- రాజేశ్వరికి ఉపాధి కల్పిస్తాం .. గర్భిణిపై వేధింపులు అన్యాయం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సన్నపనేని



విశాఖపట్నం: సమాజంలో ఓ స్త్రీ మాతృమూర్తిగా మారుతోందంటే అటువంటి సమయంలో అత్తమామలు, భర్త ఆమె పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోకపోగా ఆమెను చిత్రహింసలకు గురిచేయడం వారి విచక్షణా రహితానికి పరాకాష్ట అని రాష్ట్ర మహిళా తరువాయి 2లో..

## రూ. 405 తగ్గిన పసిడి ధర



దిల్లీ: కొనుగోళ్ల అండతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం ధర క్రమంగా తగ్గుతూ వస్తోంది. గురువారం ఒక్క రోజే రూ. 405 తగ్గడంతో 10 గ్రాముల పసిడి ధర రూ. 32,385కు పడి పోయింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. దేశీయంగా డిమాండ్ తగ్గడంతో బంగారం ధర దిగొచ్చిందని తరువాయి 2లో..




## పరిషత్ ఎన్నికల నిర్వహణపై ఈసీ సమీక్ష

**తెలంగాణలో కలెక్టర్లతో సమావేశం**




హైదరాబాద్: తెలంగాణలో పరిషత్ ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లతోపాటు పోలీసు, పంచాయతీ అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన సమీక్ష సమావేశం ముగిసింది. ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి, డీజీపీ మహేందర్‌రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి తరువాయి 2లో..



# గోదావరి జలాలను అందించడమే నా లక్ష్యం

## – ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప



పెద్దాపురం: పెద్దాపురం పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో భాగంగా పుణ్య గోదావరి జలాలను అందించడమే నా లక్ష్యమని, ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి చినరాజప్ప అన్నారు. బుధవారం ఛైర్మన్ రాజా సూరిబాబురాజు నివాసంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో చినరాజప్ప మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుని వెళ్ళి, పార్టీ గెలుపుకు, పార్టీ అభ్యర్థిగా తిరిగి నన్ను గెలిపించడానికి ఐక్యమత్యంగా మీరు చేసిన కృషికి కార్యకర్తలకు చినరాజప్ప ధన్యవాదాలు తెలిపారు. 2014లో నేను ఎవరో పరిచయం లేకపోయిన, నన్ను ఆశీర్వదించి గెలిపించిన దానికి కృతజ్ఞతగా పెద్దాపురం నియోజకవర్గంలో 600 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేసి ప్రజలకు అందించడానికి మీ సహకారం మరువలేనిదని చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణ ప్రజలకు అతి ముఖ్యమైన గోదావరి జలాలతో తాగునీటి సమస్య పరిష్కారానికి 12 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించబడునని, అదేవిధంగా 3వవిడత 900 గృహాల నిర్మాణానికి కూడా అంకురార్పణ చేయబడునని, రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు.

ఈ 5సం॥లలో ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు నా పై చూపిన అభిమానానికి, విశ్వాసానికి, కృషికి మంత్రి చినరాజప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ప్రముఖ పారిశ్రామికవేత్త మచ్చే శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంధి సత్యనారాయణ, పప్పల రామకృష్ణ, త్సలికి సత్యభాస్కర్, బీరక ప్రసాద్, ఆత్మ ఛైర్మన్ కలకపల్లి రాము, పప్పల బుజ్జి, అన్నాబత్తుల అంజి, రెడ్డి లక్ష్మి, రామవరపు వరలక్ష్మి, మీడిశెట్టి కుమారి, గాలి లక్ష్మి, మైనర్‌బాబు, ఆలీ, అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది మంది పేకాటరాయుళ్లు అరెస్టు



అదుపులో తీసుకున్న పేకాటరాయుళ్లు

నర్సీపట్నం : నర్సీపట్నం ఫైర్ స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశామని నర్సీపట్నం టౌన్ సిఐ లక్ష్మణరావు తెలిపారు. వీరి వద్ద నుంచి 16150 నగదును స్వాదీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

# సన్ స్కూల్‌లో అవగహన సదస్సు



భీమునిపట్నం : సన్ స్కూల్ విద్యార్థులకు బుధవారం భీమిలి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వెంకట నారాయణ ఎస్ ఐ పి. శ్రీనివాస్ లు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిప్పించారు.

తెలి యని మనుషులతో జరిగే పరి చయాలు ఎటువంటి అనర్థాలు దారి తీస్తాయోనని, అలాగే ఇండి యన్ పీనల్ చట్టం మరియు ఇతర చట్టాల గురించి, సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి వివ రించారు. అలాగే సెల్ ఫోన్ వాడకం, నేటి సమా జంలో ఎలా ప్రవర్తించాలో విద్యార్థుల జీవత విధానం ఎలా ఉండాలో అవగాహన కల్పించారు.

# ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు ప్రణాళికలు సిద్ధం చేయండి

## జెసి. కె.వెంకటరమణారెడ్డి



విజయనగరం : సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తహసిల్దార్లకు జాయింట్ కలెక్టర్ జె.వెంకటరమణారెడ్డి సూచించారు. కౌంటింగ్ పారదర్శకంగా చేపట్టేం దుకు సిబ్బంది సిద్ధం కావాలన్నారు. ఎన్నికల కౌంటింగ్, స్ట్రాంగ్‌రూమ్‌ల బధ్రతలపై సూచనలు ఇచ్చారు. టేబుళ్ళు ఏర్పాటు, ఇతర అవసరాలతో కూడిన నివేదికను రూపొం దించాలని తెలిపారు. సెక్టోరియల్ అధి కారులు, రూట్ అధికారులు, జోనల్ అధికారు లను ఎంపికచేయాలని, తద్వారా డేటాబేస్ రూపొందించుకుని ఫస్ట్ ర్యాండమైనేజన్‌కు సంసిద్ధం కావాలన్నారు. ఆర్‌ఓలు,ఎఆర్‌ఓలకు ఈ నెలలోగా కౌంటింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. వారిద్వారా 600 మందికి రెండుదశల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఎటువంటి లోపాలు లేకుండా ముందుగానే ఏర్పాట్లు చేసే సమయం ఉన్నందున ఈ ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇవిఎం, వివిప్యాడ్ స్లిప్‌లు,పోస్టల్‌బ్యాలెట్ లెక్కింపు వేరువేరుగా ఏరాపట్లు చేయాలని ఆదేశించారు. సమాచారం ఎవరికీ ఇవ్వరాదని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద విధులు అప్రపమత్తంగా నిర్వహించాలని ఏఏనియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఆయా తహసిల్దార్లు ఎనిమిది గంటపాటు తమ విధులను ఏమరపాటుతో నిరవ్వర్తించాలన్నారు. ఎన్నికల కౌంటింగుపై అలక్ష్యం తగదన్నారు. ఇవిఎంలను కాపాడే బాధ్యత మనదే అని గుర్తుచేశారు. పార్టీప్రతినిధులకు పోటీచేసే అభ్యర్థులకు నోటీసులు జారీచేసి స్ట్రాంగ్ రూములు బయల వారి ఏజంట్లను నియ మించుకోవాలని సూచించారు. అవసరమైతే షామిషానాలు, కుర్చీలు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 జె.సీతారామారావు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఈ నెల 20న జీసెస్ రన్

విజయనగరం : జిల్లా క్రిష్టియన్ సంక్షేమ సంఘం (డిసిడబ్ల్యుఎ)ఆధ్వర్యంలో ఈనెల 20న ఉదయం 6 గంటలకు గవరవీధి సిమ్స్‌చర్చ్ నుండి జీసస్‌రన్ నిర్వహిస్తున్నామని సంఘ ప్రతినిధలు ఆర్.ఎస్.జాన్ ఫెలోమిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం కరపత్రాలు ఆవిష్కరించారు. స్థానిక వైష్ణవవీధి, న్యూపూర్ణ జంక్షన్, ఎస్.కె.టెంపుల్ మీదుగా ఈ కార్యక్రమంలో యజ్జోజు, డాని, ఇ.పట్టా తదితర పెద్దలు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ వినియోగం తగ్గించండి..

# పర్యావరణాన్ని పరిరక్షించండి

### బార్, వైన్‌షాప్ యజమానులతో కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



విజయనగరం : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్. వర్మ అన్నారు. గురువారం ఆయన చాంబర్‌లో బార్, వైన్‌షాప్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్, వైన్‌షాపుల వద్ద ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్‌పాకెట్లు విచ్చలవిడిగా రోడ్డుపై పడేయడంతో పారిశుద్ధ్య సమస్య తలెత్తుతుందన్నారు. బార్, వైన్‌షాపుల వద్ద డెస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకుని, తడి, పొడిచెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. సోమవారం నుండి పట్టణంలో తనిఖీలు నిర్వహిస్తామని, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించే షాపుల యజమానులకు 2,500 రూపాయల నుండి 5వేల రూపాయల వరకు జరీమానా విధిస్తామన్నారు. అలాగే చట్టపరంగా చర్యలు తీసుకుని, షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే బార్, వైన్‌షాపుల వద్ద ప్లాస్టిక్ నియంత్రణను పాటించాలని సూచించారు. సాలూరు, బొబ్బిలి ప్రాంతాల్లో ఏవిధంగా ప్లాస్టిక్‌ని నియంత్రిస్తున్నారో, అదే తరహాలో పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ నియంత్రణకు పురపాలక సంఘం తరపున కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎంహెచ్‌ఓ డా.దీపక్, పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ, పలువురు బార్, వైన్‌షాపుల యజమానులు, సిబ్బంది, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పైపులైన్ రిపేర్



విజయనగరం : స్థానిక పూల్‌భాగ్ వద్ద త్రాగునీటి పంపింగ్ లైన్ లీకై నీరు వృధాగా పోతుండడంతో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే స్పందించి రిపేరు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఇ మత్స్యరాజు మాట్లాడుతూ పట్టణంలో పైప్‌లైన్ల లీకులకు మరమ్మతులను చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా పైపులు లీకై నీరు వృధాగా పోతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు.

అలాగే సమయానుకూలంగా కొళాయిలు ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. రెండు రోజుల వ్యవధిలో ప్రతీ వార్డుకు త్రాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే కొళాయిలు లేనిచోట ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేస్తున్నామన్నారు. బోరు మరమ్మతులకు సంబంధించిన మెటీరియల్ తెప్పిస్తున్నామని, బోరు మరమ్మతులను చేపడతామన్నారు.

మొదటి పేజీ తరువాయి

## భారత్ సౌర్యానికి ఎదురులేదు

వ్యాఖ్యానిం చారు. ప్రస్తుతం జమ్ముకశ్మీర్‌లోని రెండు, మూడు జిల్లాల్లో మాత్రమే ఉగ్రవాదం ఉందని, ఈ జిల్లాల్లో తప్ప మరే ప్రాంతంలోనూ ఈ ఐదేళ్లపాటు బాంబు పేలుళ్ల చోటు చేసుకోలేదని ఆయన తెలిపారు. గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం.. నెహ్రూని అగౌరవపర్చడానికి నిర్మించిన విగ్రహం కాదని మోది తెలియజేసారు. సర్దార్ పటేల్ దేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రి అయి ఉంటే, ఇప్పటి పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉండేవని ప్రధాని మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు గుజరాత్ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, సర్దార్ సరోవర్ ప్రాజెక్టును 40 ఏళ్ల క్రితమే పూర్తి చేసి ఉంటే గుజరాత్ పరిస్థితులు చాలా మెరుగ్గా ఉండేవని అన్నారు. నెహ్రూ కుటుంబం నుంచి కాకుండా వేరే వారిని కనీసం ఐదేళ్లు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోగలరా? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో తాను నేర్చుకున్న విషయాలు తనకు చాలా ఉపయోగపడుతున్నాయని మోదీ తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. 2017లో డోక్లాంలో భారత్, చైనా మధ్య ప్రతిష్టంభన ఏర్పడిన సమయంలో అవి బాగా ఉపయోగపడ్డాయి అని మోదీ వ్యాఖ్యానించారు. కాగా, లోక్‌సభ మూడోదశ ఎన్నికల్లో భాగంగా గుజరాత్‌లోని 26 స్థానాలకు ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ స్థానాల్లోనూ గెలుపొందింది.

## 120కి పైగా సీట్లు ఖాయం

వెళ్లనున్నట్లు చంద్రబాబు తెలిపారు. పీలేరులో ఎన్నికల కమిషన్... ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్న టీడీపీ అభ్యర్థి కిశోర్ కుమార్‌రెడ్డి సీఎంకు చెప్పారు. ప్రతిపక్షం ఏం చెబితే ఈసీ ఆ పనిచేసిందని ఆయన తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. అందుకే ఎన్నికల కమిషన్‌పై పోరాడుతున్నానన్నారు. ఫామ్-17 గురించి అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు.

22న పార్టీ అభ్యర్థులతో భేటీ కానున్న చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో ఈనెల 22న చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సందర్భంగా 175 మంది అసెంబ్లీ అభ్యర్థులు... 25 మంది లోక్‌సభ అభ్యర్థులను సమావేశానికి రావాలని ఆదేశించారు. పోటీ చేసిన అభ్యర్థులందరితో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్‌పై పోరాడుతున్నానన్నారు. ఫామ్-17 గురించి అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు.

## ఏపీలో మూడు జిల్లాలకు పిడుగు హెచ్చరిక

పిడుగులు పడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.

## ప్రధానికి పోటీగా వారణాసి నుంచి ప్రియాంక!

వార్తలను మీరు తోసిపుచ్చడం లేదు కదా అని మీడియా ప్రతినిధి మళ్లీ అడగగా.. నేను ఏ వార్తలను ధ్రువీకరించడం లేదు.. తోసిపుచ్చడం లేదు అని అన్నారు. తన తల్లి సోనియా గాంధీ సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీ నుంచి పోటీ చేయాలని గత నెల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రియాంకగాంధీని కోరారు. దానికి ఆమె స్పందిస్తూ.. నేను పోటీ చేసే స్థానం వారణాసి ఎందుకు కాకూడదు అని తిరిగి ప్రశ్నించారు. ఆ మరుసటి రోజే పార్టీ కోరుకుంటే తాను ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. దీంతో ప్రియాంక వారణాసి నుంచి పోటీ చేసే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తాయి. ఇటీవల ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా కూడా ఆమె వారణాసి నుంచి పోటీ చేసే అవకాశాలున్నట్లు సూచనప్రాయంగా చెప్పారు. మరోవైపు వారణాసిలో కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో ప్రియాంక గాంధీ పోటీపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ వారణాసి నుంచి ప్రియాంక గనుక బరిలోకి దిగితే దేశంలోనే అత్యంత ప్రతిష్మాత్మక ఎన్నిక ఇదే అవుతుంది.

## రూ. 405 తగ్గిన పసిడి ధర

మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అటు వెండి కూడా నేడు బంగారం దారిలోనే పయనించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు లేకపోవడంతో కేజీ వెండి ధర రూ. 104 తగ్గి రూ. 38,246గా ఉంది. అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర 1,276.10 డాలర్లు, ఔన్సు వెండి ధర 15.10 డాలర్లు పలికింది.

## పరిషత్ ఎన్నికల నిర్వహణపై ఈసీ సమీక్ష

హాజరయ్యారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై జిల్లాల వారీగా అధికారులతో ఈసీ చర్చించింది. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. 539 జడ్పీటీసీ, 5817 ఎంపీటీసీ స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 6న మొదటి విడత, మే 10న రెండో విడత, మే 14న మూడో విడత పోలింగ్ జరిగే అవకాశముంది.

## మానవ మృగాలను కఠినంగా శిక్షించాల్సిందే

కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న రాజేశ్వరిని పరామర్శించేందుకు వచ్చిన ఆమె రాజేశ్వరి గర్భిణి అని తెలిసి కూడా ఆమెపై విచక్షణా రహితంగా వికృత చర్యలకు పాల్పడడం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవలసిన ఘటన అని ఆమె అన్నారు. రాజేశ్వరి అత్త కూడా ఒక మహిళ అయి ఉండి నిండు గర్భిణిపై దాడికి పాల్పడడం విచారకరమని అన్నారు. తోటి మహిళపై భౌతిక దాడులు చేయడంలాంటి ప్రవర్తనలతో సభ్య సమాజంలో తిరుగుతున్న మానవ మృగాలకు కఠిన శిక్షలు విధించాలని, వారిని శిక్షిస్తున్నందుకు పోలీసులుగాని, ప్రభుత్వంగాని, రాజకీయ నాయకులు గాని వత్తాసు పలకరాదన్నారు. రాజేశ్వరికి కింగ్‌జార్జి ఆసుపత్రి వైద్యులు సరియైన చికిత్సనందించాలని ఆదేశించారు. చికిత్స అనంతరం ఆమెకు తగిన విధంగా జీవనభృతి కల్పిస్తామని, పుట్టిన బిడ్డకు అన్ని విధాలా సహాయసహకారాలందిస్తామని ఆమె పేర్కొన్నారు.

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న జ్యోతి కుటుంబాన్ని వరామర్శిందుకు మల్కాపురం వెళ్లారు. లెక్చరర్ అంకూర్ ఆమెను చంపి ఉంటారా? లేదా ఆమె హత్య వెనుక గల కారణాలపై త్వరితగతిన విచారించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు. ఈమె వెంట కెజిహెచ్ సూపరింటెండెంట్ అర్జున్‌తో పాటు మహిళా కమిషన్ సభ్యులు, ఇతర మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండో దశ పోలింగ్

ముగిసింది. మరో సున్నితమైన రాష్ట్రం జమ్ముకశ్మీర్‌లో రెండు స్థానాలు శ్రీనగర్, ఉదంపూర్ పార్లమెంటరీ స్థానాలకు పోలింగ్ పూర్తయ్యింది.

# కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

రాయగఢ్: జమ్మూ కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని.. భాజపా అధికారంలో ఉన్నా, లేకపోయినా కశ్మీర్‌ను భారత్ నుంచి విడదీయడం అసాధ్యం అని భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయగఢ్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని.. అలా వచ్చిన వెంటనే చొరబాటుదారులను గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కశ్మీర్‌లో మే నెలలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జమ్మూ కశ్మీర్‌లో కూడా ఒక ప్రధాని ఉండాలని కాంగ్రెస్ మిత్రపక్షం అయిన నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఒమర్ అబ్దుల్లా వాదిస్తున్నారు. ఒక దేశానికి ఇద్దరు ప్రధానులు ఉండడం సాధ్యమేనా? ఈ విధంగా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాహుల్ బాబాపై ఉంది. కానీ ఆయన ఏమాత్రం స్పందించడం లేదు. కశ్మీర్‌ను భారత్ నుంచి ఎవరూ వేరుచేయలేరు. ఎవరైనా అలాంటి ప్రయత్నం చేస్తే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరు అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై విరుచుకుపడ్డారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తూ వస్తున్న ఆర్టికల్ 370ని రద్దు చేస్తామంటూ భాజపా తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే దీనికి కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు సహకరించడం లేదుంటూ షా ఆరోపించారు. ఇదే కాకుండా నరేంద్ర మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలోకి వేల సంఖ్యలో వస్తున్న చొరబాటుదారులను నియంత్రించేందుకై రూపొందించిన నేషనల్ రిజిస్టర్ ఫర్ సిటిజెన్‌ను అమలు చేస్తామని షా పేర్కొన్నారు. ఇది అమల్లోకి వస్తే కశ్మీర్ నుంచి కన్యాకుమారి, గుజరాత్ నుంచి అసోం వరకు ఉన్నటువంటి చొరబాటుదారులను దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. అలా చేయని పక్షంలో వారు దేశ భద్రతకు విఘాతంగా మారే అవకాశాలున్నాయన్నారు. కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో సీఆర్‌పీఎఫ్ జవాన్లపై జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగా బాలాకోట్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత వాయుసేన చేసిన ఎయిర్ స్ట్రైక్ విషయంలో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు సంతోషంగా లేవని షా విమర్శించారు. ఆ సమయంలో దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తే రాహుల్ కార్యాలయంలో మాత్రం ఆ సంతోషం లేదన్నారు. దేశంలో ఏదైనా ఉగ్రదాడి జరిగితే మౌనంగా కూర్చోవడానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరిగా ప్రధాని మోదీ మౌనీ బాబా కాదని షా ఎద్దేవా చేశారు. 55 ఏళ్లపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పేద, మధ్యతరగతి, ఆదివాసీలు, దళితుల కోసం ఏమీ చేయలేదన్నారు. కానీ అధికారం చేపట్టిన ఐదేళ్లలో మోదీ ప్రభుత్వం 50 కోట్ల మంది పేదవారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.

## కాళ్ళ నరాల వాపు సమస్యపై
# రేడియాలజీ చికిత్స



డాబాగార్డెన్స్: ప్రముఖ అంతర్జాతీయ రేడియాలజిస్ట్ మావెస్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ పటేల్ కోల విశాఖపట్నంలో కాళ్ళ నరాల వాపు (వెరికోస్ వీన్స్)కు సంబంధించి. ఈనెల 19, 20 తేదీల్లో సేవలు అందించనున్నట్టు తెలిపారు. గురువారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళ్లలో వాపు, మంట, కాళ్లపై నరాలు ఉబ్బడం, రంగు మారుట, పుండ్లు ఏర్పడడం, బరువెక్కడం, దురద వంటి లక్షణాలు కలిగిన వారు వెరికోస్ వీన్స్ గా పరిగణించడం జరుగుతుందని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ వ్యాధికి తొలుత హైదరాబాద్‌లో తామే మొదటి సెంటర్‌ను దశాబ్దం క్రితం ప్రారంభించామని చెప్పారు. ఈ వ్యాధితో బాధపడేవారికి స్థానికంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో శుక్ర , శనివారాల్లో కెజిహెచ్ డౌన్ లోని లూసీడ్ డయాగ్నస్టిక్ సెంటర్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు రోజుల పాటు ఆధునిక వైద్య ఈ చికిత్సను అందిస్తామని తెలిపారు. గత 10 ఏళ్ల కాలంలో తాను 6,000 మంది వెరికోస్ బాధితులకు ఈ చికిత్స అందించానని చెప్పారు. 97 శాతానికి పైగా రేడియాలజీ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభించిందని పేర్కొన్నారు. భారతదేశంలో 30 శాతం మంది ఈ సాధారణ సమస్యతో బాధపడుతున్నారని, కాళ్ళ నరాలకు సరఫరా అయిన రక్తం తిరిగి సరిగా ప్రసరణ జరగని కారణంగా ఈ సమస్య ఉత్పన్నం అవుతుందని ప్రారంభంలోనే తగిన చికిత్స పొందితే త్వరితగతిన నివారణ అవుతుందని డాక్టర్ బాలాజీ పటేల్ కోల తెలిపారు.

ప్రారంభంలో ఇది కాస్మెటిక్ డిసీజ్ గ పరిగణించ వచ్చని, తరువాత మాత్రం నొప్పి, పుండ్లు రావడం వల్ల భయపడతారని, సర్జరీ ద్వారా చేయించుకోవడాని భయపడతారని ఆధునిక విధానం ద్వారా తానూ చికిత్స అందిచడం ద్వారా ఎటువంటి భయానికి లోను కాకుండానే పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. రెండురోజుల పాటు అందించే సేవలను వినియోగించు కోవాలని, మరిన్ని వివరాలకు 8121800400, 8121200400 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఫుట్‌బాల్ జట్టు క్రీడాకారుల ఎంపిక మరియు శిక్షణ



విశాఖపట్నం: స్థానిక డా. లంకపల్లి బుల్లయ్య కళాశాల క్రీడా మైదానంలో గత పదిహేను రోజులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జూనియర్ ఫుట్ బాల్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఎ.పి స్టేట్ జూనియర్ అండర్ 16 ఫుట్ బాల్ బాలికల జట్టు ఎంపిక మరియు శిక్షణ జరిగింది. ఈ శిక్షణ లో రాష్ట్రంలో గల 13 జిల్లాలకు చెందిన 10, 11, 12 తరగతులు చదువుతున్న బాలికలు పాల్గొన్నారు. ఈ శిక్షణలో ఎంపిక అయన బాలికల జట్టు ఈ నెల (ఏప్రిల్) 20 వతేదీ నుంచి 30వ తేదీ 2019 వరకు మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో జరిగే జాతీయ స్థాయిలో మన రాష్ట్రంకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు కళాశాల క్రీడా మైదానంలో జరిగిన సభలో కళాశాల డైరెక్టర్ డా కె సత్యనారాయణ (ఎసి & సిఎ) ఎంపిక అయిన జట్టు సభ్యులను స్వయంగా పలకరించి శుభాకాంక్షలు మరియు శుభాభినందనలు తెలిపి చక్కని టీమ్ వర్క్ తో జాతీయ స్థాయిలో మన రాష్ట్రం కు పేరు తేవాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఫుట్ బాల్ సమాఖ్య అధ్యక్షుడు కొసరాజు గోపాలక ృష్ణ మాట్లాడుతూ ఈ జట్టు ఎంపిక మరియు శిక్షణ కు క్రీడా మైదానం ఉచితంగా కేటాయించిన కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా జి మధుకుమార్ కు, తమకు సహకరించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు వై శ్రీ నివాస్‌కు, శిక్షణ లో సహకరించిన వివిధ జిల్లాల నుంచి వచ్చిన శిక్షకులను, రాష్ట్ర ఫుట్ బాల్ సమాఖ్య సహాయ కార్యదర్శి కె.లక్ష్మణరావు, జిల్లా ఫుట్ బాల్ సమాఖ్య కార్యదర్శి ఎం.జగన్నాధరావు, ప్రధాన శిక్షకుడు శ్రీ రాజేష్ మరియు సహశిక్షకురాలు & జట్టు మేనేజర్ అశ్వని తదితరులకు కృతజ్ఞతా పూర్వక అభివందనలు తెలిపారు.



## 'ఉపా' చట్టం రద్దు కోరుతూ కరపత్రం ఆవిష్కరణ



డాబాగార్డెన్స్: ఉపా చట్టంపై అవగాహన కల్పించేందుకు పౌర గ్రంథాలయంలో ఆదివారం సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉపా చట్టం పోరాట సమితి కన్వీనర్లు టి. వి. రమణ, రఘురాంలు పేర్కొన్నారు. గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం 1967 దీన్నే ఉపా చట్టం అంటారని పేర్కొన్నారు. ఈ చట్టంపై ప్రజల్లో అన్ని వర్గాలకు తప్పని సరిగా అవగాహన అవసరమని వారు పేర్కొన్నారు. ఏ మనిషినైనా చట్టానికి అతీతంగా రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కుల కి భిన్నంగా సహజ న్యాయ సూత్రాలు వర్తించకుండా కోర్టులో విచారణ పేరిట సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించే అవకాశమే లేదని వారు తెలిపారు. వారి హక్కులకై పోరాటాలు చేసిన కొందరిని ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపయోగించి అని అణచివేత ధోరణి ప్రదర్శిస్తోందని ఇప్పటికే మూడు వేల కేసులు ఈ చట్టం కింద నమోదైన ఉండటం గమనార్హం అని వారు పేర్కొన్నారు. కాబట్టి ఈ చట్టంపై అన్ని వర్గాల వారు అవగాహన కలిగి ఉంటే త్వరితగతిన సత్వర న్యాయం పొందవచ్చునని వారు తెలిపారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని వర్గాల వారు అందరూ వినియోగించుకోవాలని సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మి, శ్రీలత, శ్రీరామమూర్తి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్: గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్‌సైట్ www.gitam.edu/gim ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2019) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశానికి గాను జిఎస్ఐబి ఎంట్రన్స్ టెస్ట్ (జెట్) నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్‌లో www.gsib.org ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

## ప్రధాన రహదారులపై సిసి కెమెరాలు

యలమంచిలి రూరల్: యలమంచిలి పట్టణానికి వచ్చే ప్రధాన రహదారులకు ఇరువైపులా సిసి కెమెరాల నిఘా పెంచారు. యలమంచిలిలో ఇంత వరకు పట్టణానికే పరిమితమైన సిసి కెమెరాలను ఇటీవల అన్ని రహదారుల్లోనూ అమర్చుతున్నారు. అనకాపల్లి నుంచి జాతీయ రహదారిలో యలమంచిలికి వచ్చే కొక్కిరాపల్లి జంక్షన్‌లో, తుని నుంచి యలమంచిలి వచ్చే రహదారిలో రేగుపాలెం కూడలి వద్ద పులపర్తి నుంచి ఏటికొప్పాక వెళ్లే మార్గంలోనూ ఈ కెమెరాలు అమర్చారు. కొద్ది రోజులుగా పనులు చురుగ్గా సాగుతున్నాయి. వీటి పట్ల భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరిగినా పోలీసులకు దర్యాప్తు సులభతరం కానుంది.

## ఉద్యోగులు 22లోగా పోస్టల్ బ్యాలెట్‌లు వేయాలి

నర్సీపట్నం: ఓట్ల లెక్కింపునకు సిబ్బంది నియామకాన్ని రాండమూజేషన్ పద్ధతిలో జిల్లా కలెక్టర్ నియమిస్తారని గోవిందరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులు ఈ నెల 22వ తేదీలోగా నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాక్సులో పోస్టల్ బ్యాలెట్లను వేయాలన్నారు. ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థుల ఓట్లను వేర్వేరుగా సీల్డ్ కవర్లలోనే వేయాలని, కవర్లు తెరిచి వేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఓట్ల లెక్కింపునకు అభ్యర్థులతో పాటు వారి ఏజెంట్లను అనుమతిస్తామన్నారు. సెల్‌ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ లెక్కింపు కేంద్రంలోనికి అనుమతించబడవన్నారు.

## ఎట్టకేలకు రహదారికి మోక్షం

గొలుగొండ: మండలంలో మారుమూల మైదాన గిరిజన గ్రామం రేఖపల్లి రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రూ.50లక్షలతో త్వరలో తారు వేసేందుకు మొదటి దశ పనులు ఇప్పటికే పూర్తి చేశారు.

రహదారి కోసం గ్రామస్థులు సుమారు 30 ఏళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులు చుట్టూ తిరుగుతునే ఉన్నారు. 2014లో రూ.10లక్షలు, 2016లో రూ.30లక్షలు అంచనాలతో నిధులు మంజూరు అయ్యాయి. అప్పట్లో తూతూ మంత్రంగా పనులు చేపట్టి మధ్యలో నిలిపివేయడంతో రాకపోకలకు అవస్థలు పడేవారు.

త్వరలోనే పనులు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ అధికారులు చెబుతున్నారు.

## మరుపాక మోడల్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

రోలుగుంట: ఇటీవల నిర్వహించిన ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షల్లో తమ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థుల ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సూర్యనారాయణ తెలిపారు. పాఠశాలకు చెందిన వి.నాగమణి, జి.ప్రియ, పి.యశ్వంత్, కె.స్వాతి అనే నలుగురు రావికమతం మండలం మరుపాక ఆదర్శ పాఠశాలకు ఎంపికయ్యారన్నారు.

ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం సూర్యనారాయణతో పాటు ఉపాధ్యాయుడు కె.నూరిబాబు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.

మూడేళ్లుగా తమ పాఠశాల నుంచి విద్యార్థులు మోడల్ స్కూల్‌కు ఎంపికవుతున్నారన్నారు.

## నేడు భారీ అన్నసమారాధాన

నాతవరం: ఈ నెల 19న పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రమైన నాతవరంలో కోటమ్మతల్లివనం సమీపంలో ఏర్పాటు చేసిన పాకలపాడు గురుదేవుల ఆశ్రమం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నామని గురుదేవుల శిష్యులు పన్నమిస్వామి(కుసర్లపూడి స్వామి) చెప్పారు.

గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు హరిభజన కీర్తనలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రజలు భజన బృంద సహకారంతో అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

అదే విధంగా కోటమ్మతల్లి వనంలో జూన్ 4వ తేదీ వరకు ప్రతీ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు హరిభజన కీర్తనలు జరుగుతాయని చెప్పారు. ప్రతీ మంగళవారం రోజున అన్నసమారాధాన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమానికి మండల వాసులు పాల్గని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా మాదాలమ్మ తల్లి జాతర



నాతవరం: మండలంలోని యరకంపేట గ్రామంలో శ్రీమాదాలమ్మ తల్లి పండుగ జాతర ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది చైత్రమాసంలోని ఏప్రిల్ నెలలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామ ప్రజలు అమ్మవారిని కోలాటాలతో డప్పులతో భారీగా ఊరేగించి పసుపు, కుంకుమను అమ్మవారికి సమర్పించారు. పండుగ సందర్భంగా మందుగుండు సామగ్రి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లగుడు అప్పలనాయుడు, రాజుబాబు, వరహాలరావు, శ్రీరాములు, సన్యాసినాయుడు, శ్రీనుతో పాటు మాదాలమ్మ తల్లి యూత్ ఎం.రామారావు, అయ్యప్ప, డి.ఎ.నాయుడు, గిరి, రామసత్తి, చీడిపల్లి అయ్యప్ప, శివ, బాలకృష్ణకుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి పరీక్షను వాయిదా వేయాలి
### రాష్ట్ర క్రైస్తవ నాయకుల డిమాండ్



విశాఖపట్నం: ఆంధ్ర రాష్ట్ర క్రిస్టియన్ లీడర్స్ ఫోరం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వివిధ డినామినేసన్, చర్చి సంస్థలు, సంఘాలు మరియు నాయకులు ఆదివారం అనగా లోక వ్యాప్తంగా క్రైస్తవలు ఎంతో భక్తీ శ్రద్దలతో అనుసరించే తమ ఆరాధ్య దైవం ఐనటువంటి ఏసుక్రీస్తు వారి పునరుద్ధరణ పర్వదినాన పంచాయత్ సెక్రటరీ పరీక్ష నిర్వహణ ను తప్పుబట్టారు. ఇలాంటి రోజున పరీక్ష నిర్వహించడం క్రైస్తవుల మనోభావాలను మనోభావాలను దెబ్బతీసేవిధంగా ఉందన్నారు.

ఆంధ్ర రాష్ట్ర క్రిస్టియన్ లీడర్స్ ఫోరం కన్వీనర్ అలివర్ రాయి మాట్లాడతూ ఈ విషయంపై ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర గౌరవ గవర్నర్‌కు అలానే పరీక్ష నిర్వహిస్తున్నా ఏపిపిఎస్‌సికీ ఈమెయిలు ద్వారా ఈ పరీక్షా ను వాయుదా వెయ్యాలని కోరుతూ వినతి పత్రాలు పంపడం జరిగింది అని తెలియ చేసారు. అంతేకాకుండా రాష్ట్రములో అన్ని జిల్లాలో తమ ప్రతినిధులు ఇలాంటి విజ్ఞాపన పత్రాలను వారి వారి కలెక్టర్‌లకు సమర్పిస్తునారు అని తెలియ చేసారు .

పరీక్షకు హాజరుకానున్న ఎంతోమంది క్రైస్తవలు విశ్వాసాన్ని, మత సంప్రదాయాలకు, ఆచారాలకు ప్రభుత్వం అడ్డుపడటమే కాకా అనేక క్రైస్తవ సంస్థలను పరీక్ష నిర్వహించటానికి బలవంతంగా తమ సంస్థలను ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు ఆలివర్ రాయి. అంతేకాక ప్రభుత్వ సేవలో ఉన్న క్రైస్తవులు కూడా ఈ పరీక్షా నిర్వహణలో వినియోగిస్తున్నారని రాయ్ సూచించారు.

ఈ పరీక్షల నిర్వహణ ద్వారా క్రైస్తవ సమాజం యొక్క మనోభావాలు దెబ్బతియడమే కాకా వారి మత స్వేచ ఉల్లంఘన కూడా అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నాయకులు, పాస్టర్‌లు మరియు క్రైస్తవ సమాజం తరుపున ప్రభుత్వానికి తెలియచేసారు. విశాఖ జిల్లా సీనియర్ క్రైస్తవ నాయకులు రె. డా. విల్సన్ బాబు, రె. రవి బాబు, రోల్లాండ్ విలియమ్స్, రె. శ్యామ్ ఆనంద్, రె. ఖిల్లి గ్రాహమ్, రె. ఎస్. దానియేల్ ఇతరులతో పాటు సంఘ నాయకులు, సంస్థ అధినేతలు, సంఘ కాపరులు, ప్రతినిధులు పాల్గొన్నారు

## ఏకలవ్య పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు

కొయ్యూరు: ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని గిరిజన సంక్షేమశాఖ సహాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో బాలురకు 30, బాలికలకు 30 సీట్లు ఉన్నాయన్నారు. గురుకుల వెబ్‌సైట్‌లో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 4న పాడేరుల పరీక్ష ఉంటుందని చెప్పారు.

## బోరుకు మరమ్మతులు

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం మరిసావారి కళ్లాల వద్ద పాడైన బోరుకు మరమ్మత్తులు పనులు చేపట్టారు. బోరు మరమ్మత్తులకు గురికావడంతో మూగజీవాలకు దాహం తీరడం లేదు. దీంతో స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు బోరుకు అదనపు పైపులు అమర్చి, నీటి సరఫరాను పునరుద్దరించారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## చురుగ్గా పిచికారీ పనులు

కొయ్యూరు: దోమల నివారణకు ఏసిఎం ఐదు శాతం మందు పిచికారీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెల 15 నుంచి ప్రారంభం కాగా నేటికి 11 గ్రామాల్లో పిచికారీ పనులు పూర్తయ్యాయని శరభన్నపాలెం మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఇంటి లోపల, బయట పిచికారీ చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.

## మిగులు బోజనం అనాదలకు పంపిణి



భీమునిపట్నం: భీమిలి మండలం తాటితూరు, కనకలపేట వాస్తవ్యులు కనకల జోగినాయుడు కుమారుడు శ్రీను వెడ్స్ అనిత వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన భోజనము మిగిలినది వెంటనే ఆ భోజనమును డి. సి. ఆర్. సేవారథం ద్వారా కరుణ నిలయం అనాధాశ్రమం పిల్లలకు అందజేసారు. అలాగే రెడ్డి సంతపేట వాస్తవ్యులు చిల్ల వెంకటరమణ ,రామలక్ష్మి ఫంక్షన్ లో మిగిలిన బోజనలు డి. సి. ఆర్. సేవారథం ద్వారా కరుణ నిలయం అనాధాశ్రమం పిల్లలకు అందజేసారు ఈ కార్యక్రమం లో వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ సభ్యులు మేరి , భాను , అవినాష్, వెంపాడ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దుర్గమాంబ పండుగ

పరవాడ:పరవాడమండలము బొద్దపు వానిపాలెం గ్రామంలో గురువారము దుర్గమాంబ పండుగఅంగరంపువైభవంగా జరిగింది. వేకువజాము నుండే భక్తులుఅందరూ అమ్మ వారిని దర్శించుకోని పూజలుచేసారు. తాజామాజీ సర్పంచ్ బొద్దపునూకరత్నం, మేడిశెట్టి అప్పారావు,జనసేననాయకులు బొద్దపుశ్రీనువాస్ కాసులు ,తాజామాజీ ఉపసర్పంచ్ బుగిడిగోవింద , వైసిపినాయకులు బొద్దప ుచిన్నారావు తదితర్లుఅమ్మవారిని దర్శించుకోని ప్రత్యేకపూజలు చేసారు. అనంతరము సాయంత్రముఏర్పాటు చేసిన పలు సంస్కృతికార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి.

## అవంతీ ఆద్వర్యంలో ఘనంగా వై ఎస్ విజయమ్మ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం: భీమిలి పట్టణం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బుదవారం వై.ఎస్.ఆర్. రాజశేఖరరెడ్డి ధర్మపత్ని వై.ఎస్.విజయమ్మ జన్మదినం సందర్భంగా భీమిలి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్ధి అవంతి శ్రీనివాస్ నాయకులు ,కార్యకర్తలు , మహిళలు సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవంతీ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో వై సి పి కి 120 స్థానాలు సాధిస్తామని అన్నారు. అన్ని సర్వేలలో వైసిపి కి పూర్తి మెజారిటీ వస్తాదని జగన్ సి యం అవుతారని అన్నారు. భీమిలి నుండి అత్యధిక మెజారిటి తొ గెలిచి జగన్ కి గిఫ్ట్ ఇస్తానని చెప్పారు. రానున్న రోజులలో రాజశేఖర్ రెడ్డి పాలన వస్తాదని, జగన్ పాదయాత్ర లో చేసిన హామీలు అన్ని నేరవేస్తారని తెలిపారు.రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పధకాలు వస్తాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం నాయకులు పెదబాబు, యలమంచిలి. సూర్యనారాయణ, ఏ. రామనాయుడు, ఎస్ కరుణాకర్ రెడ్డి, జీరు వెంకటరెడ్డి,బాస్కర్ రెడ్డి, అల్లిపిల్లి.నర్సింగరావు,కదిరి.ఎల్లాజీ, రామ సూరప్పడు, గుండాసు.మధునాయుడు, చెల్లూరి,గౌరినాయుడు, బాకి రెడ్డి, ప్రకాష్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## చందాలో గోప్యత

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ మొదటి దశ విజయవంతంగా ముగిసి రెండవ దశలోకి అడుగుపెడుతున్నది. అక్కడక్కడా కొన్ని ఆరోపణలు వచ్చినా మొత్తమ్మీద ఈ ప్రజాస్వామిక ప్రక్రియ మీద మన ప్రజానీకానికీ, ప్రపంచ దేశాలకూ నమ్మకం ఉన్నది. కానీ ఎన్నికలు సజావుగా సాగుతున్న ఈ తరుణంలో మోదీ ప్రభుత్వం గతేడాది ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ పథకం పట్ల తీవ్రమైన చర్చ సాగుతున్నది. రాజకీయపక్షాలకు విరాళాలు ఇచ్చే విషయమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం మన ప్రజాస్వామిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, విదేశీ కార్పొరేట్ సంస్థల ప్రభావం మన ఎన్నికలపై పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ ఎలక్టోరల్ బాండ్ల విధానం ప్రకారం-ఏ వ్యాపార సంస్థ ఏ రాజకీయపక్షానికి ఎంత సొమ్ము ముట్టచెప్పిందీ గోప్యంగా ఉంటుంది. రాజకీయపక్షాలకు ఈ వెసులుబాటు కల్పించడానికి మోదీ ప్రభుత్వం పలు చట్టాలను సవరించింది. ఈ ఎలక్టోరల్ బాండ్ల విధానాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ గోప్యత పట్ల, చట్టాలను సవరించడం పట్ల ఎన్నికల సంఘం కూడా సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో అభ్యంతరం వ్యక్తంచేసింది. దీంతో ఇది తీవ్రమైన విషయమని విచారిందగిన అంశమని సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డది. అయితే ఈ దశలో తాము ఈ విధానాన్ని ఆపజాలమని కూడా పేర్కొన్నది. ఏ రాజకీయపక్షం ఎక్కడినుంచి ఎంత సొమ్ము స్వీకరించిందనే సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. భవిష్యత్తులో సుప్రీంకోర్టు ఈ వివరాలను వెల్లడించాలని ఆదేశిస్తే, ఎన్నికల సంఘం బయటపెట్టే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఎన్నికల్లో ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రాజకీయపార్టీలకు రహస్య చందాలను నిలిపివేసే అవకాశం లేకపోవడం విచారకరం. ఎన్నికల్లో నల్లధనం ప్రభావం లేకుండా చేస్తానని చెప్పుకున్న మోదీ ప్రభుత్వం గతేడాది పలు చట్టాలను సవరించి ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్టు-ఈ కొత్త విధానం వల్ల రాజకీయపక్షాలకు నల్లధనం మరింత పెరు గడమే కాకుండా, అది ప్రజలకు తెలిసే వీలులేకుండా పోయింది. ఈ పథకం అమల్లోకి రాకముందు ఉన్న నిబంధనల ప్రకారం- రాజకీయ పక్షాలు తీసుకున్న చందాల వివరాలు ఎన్నికల కమిషన్‌కు వెల్లడించవలసి ఉండేది. వ్యాపార సంస్థలు కూడా తమ లాభనష్టాలను, ఏ రాజకీ య పార్టీకి ఎంత ఇచ్చిందనే వివరాలను సమర్పించవలసి ఉండేది. రాజకీయపక్షానికి చందా ఇవ్వాలంటే ఆ కంపెనీ కనీసం మూడేండ్ల కింద స్థాపించినదై ఉండాలె. చందాల కోసమే కంపెనీలను పుట్టించి మూతపెడుతారనే ఉద్దేశంతో ఈ నిబంధన పెట్టారు! వ్యాపారసంస్థ తన మూడేం డ్ల సగటు లాభంలో ఏడున్నర శాతానికి మించి చందా ఇవ్వడానికి వీల్లేదు. రాజకీయపక్షాలు విదేశీ కంపెనీల నుంచి చందాలు తీసుకోకూడదు. కానీ మోదీ ప్రభుత్వం విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని, ఫైనాన్స్ చట్టాన్ని మార్చింది. దీంతో విదేశీ సంస్థల నుంచి చందాలు తీసుకోవడానికి మార్గం ఏర్పడ్డది. లాభాల్లో ఏడున్నర శాతం మాత్రమే చందా ఇవ్వాలనే నిబంధన లేకపోవడం వల్ల నష్టాలొస్తున్న వ్యాపారసంస్థ లేదా విదేశాల్లోని డొల్ల కంపెనీల ద్వారా రాజకీయపక్షాలకు నిధులు చేరవచ్చు. అంటే మన ఎన్నికల వ్యవస్థను విదేశీ సంస్థలు సులభంగా ప్రభావితం చేయవచ్చు. మన ప్రభుత్వ విధానాలను ప్రలోభపెట్టి మార్చవచ్చు. ఎన్నికల కమిషన్‌కు కూడా ఏ కంపెనీ ఏ పార్టీకి ఎంత ముట్ట చెప్పిందనేది తెలిసే అవకాశం కొత్త పథకం ప్రకారం లేదు. ఆదాయపు పన్ను శాఖకు కూడా ఈ వివరాలు తెలువవు. అది ఆ కం పెనీ వాటాదారులకు కూడా తెలువదు. ఎలక్టోరల్ బాండ్‌ను తీసుకున్న బ్యాంక్‌కు మాత్రమే వ్యాపా ర సంస్థ ఏదనేది తెలుసుకునే వీలున్నది. ఏ బ్యాంకులో జమ చేస్తారో దానికి మాత్రమే ఏ రాజకీ యపక్షానికి సొమ్ము చేరిందో తెలిసే అవకాశం ఉన్నది. ఈ రెండింటి వివరాలూ కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే తెలుసుకోవచ్చు. ఇది అధికార పార్టీకీ అనుకూలాంశం. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల విధానంలోని అతిపెద్ద లోపం పారదర్శకత లేకపోవడం. ప్రతిపక్షాలకు చందాలు ఇచ్చినట్టు బయటపడితే అధికారపక్షం ఆ కంపెనీని వేధించవచ్చునని అందువల్లనే గోప్యతను పాటిస్తున్నట్టు కేంద్రం చెబుతున్నది. ఇదే జరిగితే ప్రతిపక్షం ప్రభుత్వ వైఖరిని ప్రజల ముందు ఎండగట్టాలె. అంతేకానీ గోప్యతను పాటించాలనడం తప్పు. రాజకీయపక్షాలకు ఎక్కడినుంచి నిధులు వస్తున్నాయో ఓటర్లకు తెలువాల్సిన అవసరం లేదని కేం ద్రం సుప్రీంకోర్టు ముందు చేసిన వాదన తీవ్ర అభ్యంతరకరమైనది. ప్రజలకు తాము ఎన్నుకోబో యే పార్టీ ఏ కంపెనీ నుంచి ఎంత చందా తీసుకుంటున్నదీ తెలిసే హక్కు ఉన్నది.

### చెదురుముదురు ఘటనలు మినహా

# యానాం పోలింగ్ ప్రశాంతం

### 85శాతం పోలింగ్ నమోదు





యానాం : పుదుచ్ఛేరి పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో చెదురు ముదురు ఘటనలు మినహా యానాం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. గురువారం ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ 36 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు బారులు తీరి ఓటును వినియోగించుకున్నారు. 21 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పారామిలటరీ బలగాలను, అలాగే పోలీసులను మొహరించారు. ఎన్నికల పరిశీలకురాలు సోమా భట్టాచార్య బసు, ఎన్నికల కోఆర్డినేటర్ సిటి రుద్రగౌడ్, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీ రజిత్‌సింగ్, పుదుచ్ఛేరితూర్పు విభాగ ట్రాఫిక్ ఎస్పీ ఎ.సుబ్రహ్మణ్యన్‌లు ఎన్నికల నిర్వహణ, భద్రత ఏర్పాట్లు సమీక్షించారు. స్థానిక అగ్రహారం పోలింగ్ బూత్‌లలో పుదుచ్ఛేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అలాగే ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తిరికోటి భైరవస్వామి దరియాలతిప్ప పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్ సరళి 9.30 ని॥లకు, 14 శాతం 11 గంటలకు, 31 శాతం 1 గంటకు, 49 శాతం 3గంటలకు 65 శాతం, 5 గంటలకు 81 శాతంలో 29, 610 ఓట్లు నమోదయ్యాయి. 6 గంటలకు రావలసిన పోలింగ్ సరళి పూర్తిగా వివరాలు అధికారులు వెల్లడించలేదు. సావిత్రినగర్, కనకాల పేట పోలింగ్ బూత్ లలో ఓటింగ్ యంత్రాలులో ఇబ్బందులు రావడంతో ఓట్లు నమోదు అలసత్వం ఏర్పడింది. దీంతో సుమారు 7.30 ని॥లకు వరకు పోలింగ్ జరిగింది. 34 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ ముగియడంతో ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు మధ్య స్థానిక మున్సిపల్ స్టేషన్‌లోని స్ట్రాంగ్‌రూంకి తరలించారు.

ఎన్నికల అధికారితో వాగ్వివాదానికి దిగిన ఎన్‌ఆర్.కాంగ్రెస్ నాయకుడు కురసాంపేట పోలింగ్ బూత్ వద్ద స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి శివరాజ్ మీనాతో ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి తిరికోటి భైరవస్వామి వాగ్వివాదానికి దిగారు. కురసాంపేట పోలింగ్ బూత్ వద్ద ఎక్కువ సమయం నిలుచుని వుండాలని తప్పుబట్టిన అధియకారి అక్కడ నుండి వెళ్ళిపోవాలని కోరడంతో వాగ్వివాదానికి దిగారు.

ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్నప్పుడు ఒకే చోట ఏజెంట్‌లు వుండకూడదని చెప్పినప్పటికి వినకపోవడంతో పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్కడ నుండి వెళ్ళిపోయారు

. అలాగే గిరియం పేట పోలింగ్ బూత్ వద్ద అనాయకుడు కాంగ్రెస్ నాయకులతోను, అధికారులతోను వాగ్వివాదానికి దిగారు. సావిత్రినగర్ పోలింగ్ బూత్‌ల వద్ద ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీల ఏజెంట్‌లు ఓటర్లకు నగదు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారు. అధికార్లు చూసి చూడనట్లు వ్యవహరించడంపై కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.





## కాంగ్రెస్ పార్టీకి 70శాతం ఓట్లు వస్తాయి - మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్ఛేరి పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో యానాం నియోజకవర్గంలో నూటికి 70శాతం ఓట్లు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వి.వైధిలింగంకు వస్తాయని పుదుచ్ఛేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 36వేలు ఓట్లుకు గాను పోలైన ఓట్లులో అత్యధిక ఓట్లు కాంగ్రెస్‌కు రావడం తథ్యమన్నారు. మిగిలిన 30శాతం ఓట్లు మిగిలిన 17 మంది అభ్యర్థులు పంచుకుంటారన్నారు. విజ్ఞులైన ఓటర్లు ప్రస్తుత పరిస్థితులపై మంచి అవగాహన కలిగి వున్నారని, కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వున్నారన్నారు. బీజేపీతో జత కలిసిన పార్టీలో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతారన్నారు. పుదుచ్ఛేరి రాష్ట్రంలో ఎన్‌ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడం ఖాయమన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాల అమలుకు ప్రజలు ఓటు ద్వారా ఆదరిస్తారన్నారు.

## కవి సమయం

### 'ఆటోవాలా'

'ఆటోవాలా!... ఆటోవాలా!'
గుండె ఖలేజా ఉండేవాడా!
అసలు - సిసలు హీరోగా బ్రతకాలనుకునేవాడా!
నీ భుజ స్కంధాలపై బ్రతికేవాళ్లు
పెట్రోల్ బంక్, మెకానిక్స్, టింకర్స్, ఎలక్ట్రికల్స్
పెయింటర్స్॥ మొ॥ నీ కుటుంబీకులే కదయ్యా॥ ...॥ఆటో॥
క్షణం, క్షణం, భయం, భయం ఇంటా-బైట
గుండె దడలు కొట్టినా!
నీ ప్రయాణం నిరంతరం సాగించెవాడా!
నీ ప్రయాణీకులను సుస్థిర స్థానాలకు చేర్చేవాడా! ...॥ఆటో॥
ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నీ ప్రయాణం సాగించినా!
ఇక్కడెందుకు ఆపావు... అక్కడెందుకు ఆపావు
ఆటో తాళం చెవిని తీసుకొనిపోయి
ఆటోని తీసుకురా... రా!అన్న
రహదారుల - రక్షదళాల ఆగడాల రాజ్యంలో
ఆకాశం మీద నడ్పమంటావా! అనలేక
హం యాం సమర్పించెవాడా! ...॥ఆటో॥
దళాలుగా మారితే
వీళ్లకు పెంచెందుకే ఆటోలు పుట్టాయని
చావలేక, బ్రతకలేక, దిన, దిన గండంగా బ్రతికేవాడా!
అక్షరాలు రాని వాడికి ఎం ఉద్యోగమొస్తుందని
ఆటోని నడ్పుకుంటే - ఆకాంక్షలు ఎక్కువే!
లక్షలు జల్లి - చిల్లర వేరుకుంటుంటే;
వీర ముష్టికి బలియైనోడా! ...॥ఆటో॥
చావడానికైనా ఖలేజా ఉండాలిగా
ఫైనాన్స్ కట్టలేక ఆత్మహత్యలకు బలియైనోడా!
బస్సులో జనాలు వ్రేలాడుతూ వెళ్తుంటే;
ఎం చూస్తుంది - ఎం చేస్తుంది
ఈ రహదారులు- రక్ష దళాధిపతుల లోకం
ఏమిటో వ్యవస్థ... ఏమిటీ అవస్థ అంటుందీ లోకం
పిచ్చుకులపై బ్రహ్మాస్త్రం ప్రయోగించే
రక్ష దళాలను చూసేనే; కచ్చల ఉచ్చ పోసుకొనే
యువతకు బ్రతుకు ధైర్యం- ప్రోత్సాహానిచ్చెదెవరని?
ఎవడెలా పోతేం - నా సంపాదనే నాకు ముఖ్యంమన్న
రక్షక దళాల లోకంలో;
నీ లాంటి ఆటోలు మూగబోవునప్పుడు
జన జీవనం స్థంబించునప్పుడే! ...॥ఆటో॥

...కవితా రచన
యల్.సిద్ధూ

## పంచాంగం

| మాసం : చైత్ర , తిథి : పూర్ణిమ సా.4.59; చిత్ర రా.8.00; ఉ.శే.వ.6.14వ; రా.వ.1.25ల 2.58. | శుక్రవారం 19-04-2019 |
|---|---|

a **మేషం** :మీ ఔదార్యాన్ని కొంతమంది దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. అందరికీ సహాయం చేసి మాటపడతారు. దైవ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. b **వృషభం** : చిరు వ్యాపారులకు లాభదాయకం. ఉద్యోగస్తులకు పై అధికారుల వల్ల ఒత్తిడి, చికాకులు తప్పవు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు తలెత్తినా తాత్కాలికమే నని గ్రహించండి. ప్లీడర్లకు, ప్లీడరు గుమాస్తాలకు సత్కా లం. C **మిథునం** : స్త్రీల ఏమరుపాటుతనం వల్ల విలువైన వస్తువులు చేజార్చు కునే అవ కాశం ఉంది. పాతరుణాలు తీర్చడంతో పాటు విలువైన పరికరాలు అమర్చు కుంటారు. d **కర్కాటకం** : విదేశీ వస్తువులపట్ల ఆకర్షితులవుతారు. మీరు ఊహించిన దానికంటే అధికంగా వ్యయం అవుతుంది. స్త్రీలకు, కళ్ళు, తల, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. రాజకీయనాయకులు సభలు, సమావేశాలు, బృంద కార్యక్రమాల్లో పాల్గొంటారు. e **సింహం** : కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల వ్యవ హారాలు పునరాలోచన అవసరం. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి.

## ఓటు వేసి గుండెపోటుతో వ్యక్తి మృతి

యానాం : పుదుచ్ఛేరి పార్లమెంటు ఎన్నికలలో తనకు నచ్చిన పార్టీకు ఓటు వేసి గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన యానాంలో చోటుచేసుకుంది. గురువారం మెట్టకుర్రు వంశీకృష్ణ కాలనీ పోలింగ్ బూత్‌లో అదే గ్రామానికి చెందిన యనమద్దల వెంకటరమణ (57) తన భార్య కనకదుర్గతో కలిసి ఓటు వేశారు. వేసిన కొద్ది సెకన్లలో గుండెపోటు రావడంతో పోలింగ్ బూత్‌లో కుప్పకూలిపోయాడు. దీంతో స్థానికులు హుటాహుటిన యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె వున్నారు. కూలి పనిచేసుకుని జీవిస్తున్న ఈ కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయారు. ఆ కుటుంబం వీధిన పడ్డాది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి మల్లాడి మృతుని ఇంటికి చేరుకుని ఒదార్పు ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లును గ్రామపెద్దలు దగ్గర వుండి చేయాలని కోరారు.

# హయగ్రీవావతారం



సకల చరాచర సృష్టికి కర్త అయిన బ్రహ్మకు శక్తిని ఇచ్చేవి వేదాలే, ఆ వేదాల సంరక్షణలో నిరంతరం మహావిష్ణువు నిమగ్నమై ఉంటాడని, విష్ణుతత్వ మహత్యాన్ని, వేద విజ్ఞాన ఔన్నత్యాన్ని గురించి ఈ కథ తెలియజేస్తుంది. శ్రీ మహావిష్ణువు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం ఎన్నో విధాలుగా ఎన్నెన్నో సందర్భాల్లో అవతరించాడు. తేజోవంతమైన రూపంతో ఆయన హయగ్రీవావతారం పొంది వేదాలను రక్షించాడు. కేవలం వేదోద్ధరణ లక్ష్యంగా హయగ్రీవావతారం కనిపిస్తుంది. పూర్వం శ్రీ మహావిష్ణువు నాభికమలంలో ఆసీనుడై ఉన్న సృష్టికర్త బ్రహ్మ తన పనిలో తాను నిమగ్నమై ఉండగా మధుకైటభులు అనే ఇద్దరు రాక్షసులు గదలను ధరించి మెల్లగా బ్రహ్మదగ్గరకు చేరి మనోహర రూపాలతో భాసిల్లుతున్న నాలుగు వేదాలను అపహరించారు. బ్రహ్మ చూస్తుండగానే అపహరించిన వేదాలతో ఆ దానవులు సముద్రంలో ప్రవేశించి రసాతలానికి చేరారు. వేదాలను కోల్పోయిన బ్రహ్మ వేదాలే తనకు ఉత్తమ నేత్రాలని, వేదాలే తనకు ఆశ్రయాలని, వేదాలే తనకు ముఖ్య ఉప స్యాలని అవి లేకపోతే తాను సృష్టిని చేయడం కుదరదని విచారిస్తూ ఆ ఆపద నుంచి ఎలా బయటపడాలా అని ఆలోచించసాగాడు. ఆయనకు వెంటనే శ్రీమహావిష్ణువు గుర్తుకు వచ్చి పరిపరివిధాల స్తుతించాడు. బ్రహ్మ ఆవేదనను శ్రీహరి గ్రహించి వేద సంరక్షణ కోసం యోగ రూపంతో ఒక దివ్యశరీరాన్ని పొందాడు. ఆ శరీరం చంద్రుడిలా ప్రకాశించ సాగింది. ఆ శరీరమే హయగ్రీవ అవతారం అయింది. నక్షత్రా లతో నిండిన ఆకాశం ఆయన శిరస్సుగా మారింది. సూర్యకిరణ కాంతితో ఆయన కేశాలు మెరవసాగాయి. ఆకాశం పాతాళం రెండు చెవులుగా, భూమి లలాటభాగంగా, గంగా సరస్వతులు పిరుదులుగా, సముద్రాలు కనుబొమ్మలుగా, సూర్యచంద్రులు కన్నులుగా, సంధ్య నాసికగా, ఓంకారమే ఆయనకు అలంకారంగా, విద్యుత్తు నాలుకగా, పితృదేవతలు దంతాలుగా, గోలోకం బ్రహ్మలోకం రెండు పెదవులుగా, తమోమయమైన కాళరాత్రి ఆయనకు మెడభాగంగా అలరారాయి. ఈ విధమైన ఒక దివ్యరూపాన్ని ధరించిన శ్రీహరి హయగ్రీవావతారం బ్రహ్మ ముందు నుంచి అంతర్ధానమై రసాతలానికి ప్రవేశించింది. అక్కడ హయగ్రీవుడు ఉదాత్త, అనుదాత్త స్వరయుక్తంగా పెద్దగా సామవేదాన్ని గానం చేయసాగాడు. ఆ గానరసం రసాతలంలో వేదాలను దొంగిలించి దాక్కున్న రాక్షసుల చెవులకు కూడా సోకింది. ఆ గాన రసవాహినికి ఆ రాక్షసులిద్దరు పరవశించి బ్రహ్మ దగ్గర నుంచి తాము తెచ్చిన వేదాలను ఒక చోట భద్రం చేసి గానం వినిపించిన దిక్కుకు పరుగులు తీశారు. అయితే ఇంతలో హయగ్రీవుడు రాక్షసులు దాచిన వేదాలను తీసుకొని సముద్ర గర్భం నుంచి బయటకు వచ్చి అక్కడ ఈశాన్యభాగంలో హయగ్రీవరూపాన్ని విడిచి తన స్వరూపాన్ని పొందాడు. రాక్షసులు గానం వినిపించిన దిక్కుకు బయలుదేరి వెళ్లి ఎంత వెతికినా, ఎక్కడ వెతికినా ఎవరూ కనిపించలేదు. వెంటనే తమ వేదాలను దాచి ఉంచిన ప్రదేశానికి వెళ్లి చూశారు. అక్కడ వేదాలు కనిపించలేదు. వెంటనే ఆ ఇద్దరూ రసాతలం నుంచి వెలుపలికి వచ్చి సముద్రంలో దివ్యతేజ కాంతి పుంజంలాగా ఉండి ఆదిశేషుడి మీద యోగ నిద్రాముద్రలో ఉన్న శ్రీమహావిష్ణువును చూశారు. ఆ రాక్షసులు తాము దాచిన వేదాలను అపహరించింది ఆ శ్వేతపురుషుడేనని, తమ దగ్గర నుంచి వేదాలను తెచ్చినది కాక ఏమీ తెలియనట్లు నిద్రిస్తు న్నాడని కోపగించుకొని శ్రీమహావిష్ణువు మీదకు యుద్ధానికి వెళ్లారు. అప్పుడు విష్ణువు ఆ రాక్షసులతో యుద్ధం చేసి వారిని సంహరించాడు. ఇలా హయగ్రీవావతారం వేదోద్ధరణ లక్ష్యంగా అవతరించింది.







ప్లాట్లు అమ్మకంనకు గలవు
సబ్బవరం మండలంలో ఆరిపాక మెయిన్‌రోడ్డులో 22 సెంట్లు, 190 చ॥గ॥, 173 చ॥గ॥ ఇల్లు వుడా ప్లాట్లు మరియు పంచాయితీ ప్లాట్లు అమ్మకంనకు కలవు.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9866955823; 8247641310

# విజయం మనదే ధీమా వ్యక్తం చేస్తున్న మంత్రి కిడారి శ్రావణ్ కుమార్


కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి వర్యులు కిడారి శ్రావణ్ కుమార్

అనంతగిరి : మండలంలోని గుమ్మ పంచాయతీ ఈత మాను వలస గ్రామం లో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పార్టీ కార్యకర్తలు మాట్లాడారు విజయం మనదేనని ఎవరు విజయం పై ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు మనకు ఉన్నాయని మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తక్కువ సమయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ చేసిన సేవలు స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు పై ఉన్న అభిమానం తననువిజయం వైపు నడిపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు రాష్ట్రంలో వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అలాగే మన అరకులోయను సుందరంగా తీసుకునేందుకు మనకు మరల మరో అవకాశం వస్తుందని దీనిపై ఎవరు ఎటువంటి సందేహాలు అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు అంటి పర్తి బుచ్చిబాబు, కార్యదర్శి తడబరిక ఆనందరావు. స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మి,జన్ని అప్పారావు, ఎమ్ టీసీ సభ్యులు సోము నాయుడు,నిర్మల మండల బీసీ సంఘం అధ్యక్షుడు భీంపోలు శివ, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పన్నులు ఏకమొత్తంలో చెల్లించిన వారికీ ఐదు శాతం రిబేటు

భీమునిపట్నం : జివియంసి భీమిలి జోనల్ పరిది లో గల ఆస్థి పన్నులు, కాలి స్థలాల పన్నులు ప్రభుత్వం వారీ ఉత్తర్వులు ప్రకారం 2019-20 సంవత్సరం కు సంభందించిన ఆస్థి పన్నులు మరియు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తం లో చెల్లించిన వారికీ ఐదు శాతం రిబేటు ఇస్తామని, సదరు పన్నులు భీమిలి జోనల్ కార్యలయం ఏరియాలో గల ఈ సేవా కేంద్రం లో మరియు జోనల్ కార్యలయం పనిచేయు సమయం లో మరియు ఏప్రిల్ 2019 మాసం లో గల అన్ని సెలవు దినములలో చెల్లించ వచ్చని జోనల్ కమిషనర్ చుక్కల. గోవిందరావు తెలియజేశారు. ఈ అవకాసం ను అందరూ ఉయోగించుకోవాలని కోరారు.

## ఈ నెల 30 వరకు ఇంటి పన్ను బకాయి పై ఐదు శాతం రాయితీ
### జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి

కంచరపాలెం : ఇంటి పన్ను బకాయి చెల్లించే వారికీ ఈ నెల 30 వరకు ఐదు శాతం రాయితి కల్పిస్తున్నట్లు జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు ఆస్థి పన్ను చెల్లిపు దారుల సౌకర్యార్థం సెలవు దినాల్లో సైతం జ్ఞానాపురం జోన్ 4 కార్యాలయం అదనపు కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఉదయం9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు కౌంటర్లు పని చేస్తుందని తెలియజేశారు. సకాలంలో ఆస్థి పన్ను చెల్లించి నగరాభివ ృధికి తోర్ప డాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## పన్ను వసూళ్లను వేగవంతం చేయండి మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్. వర్మ



విజయనగరం : పట్టణ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని పురపాలక రెవిన్యూ సిబ్బందికి కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ఆదేశించారు. గురువారం ఆయన చాంబర్‌లో పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్ వర్మ మాట్లాడుతూ పన్ను వసూళ్లపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా మొండిపన్ను బకాయిలపై తగిన ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాలపైన ఏడాది పన్ను ఎర్లీ బర్డ్ పథకం క్రింద ముందస్తుగా చెల్లించే వెసులుబాటు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆస్తి పన్నుకు సంబంధించి 2019-2020 ఆర్థిక ఏడాది డిమాండ్ నోటీసులు ఇంకా రానందున, పాత డిమాండ్ నోటీసులతో ఈ పథకం క్రింద చెల్లించి ఐదుశాతం రిబేట్‌ను పొందవచ్చునన్నారు. ఈనెల 30 వరకు ఎర్లీ బర్డ్ స్కీం క్రింద ముందస్తు ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. ఎర్లీ బర్డ్ ఆస్తి పన్ను రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వచ్చే యజమానుల కోసం మున్సిపల్ రెవిన్యూ విభాగంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సర్వర్‌లో సాంకేతిక ఇబ్బందులు కారణంగా ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుందని, ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇప్పటివరకు పన్నుల పరిధిలో లేని ఆస్తులకు కొత్తగా పన్నులను వేయడానికి కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఒరిజినల్ పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించి పన్నులు వేయాలని సూచించారు. ప్రజలందరూ పురపాలక కార్యాలయం వద్ద పురసేవ (ఇఆర్‌పి) ద్వారా మాత్రమే ఆస్తిపన్నులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే 2019-2020 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన వసూళ్లు సాధించే దిశగా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 21లోగా పాలిసెట్‌కి దరఖాస్తు చేసుకోవాలి

భీమునిపట్నం : పాలిటెక్నిక్ కాలేజీలలో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించే పాలిసెట్‌కు దరఖాస్తుల స్వీకరణ వేగవంతమైనది. ఇంకా దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు ఈ నెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని భీమునిపట్నం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వి.శ్రీనివాసరావు విలేఖరులకు తెలిపారు. పదవ తరగతి తత్సమాన అర్హత కలిగినవారు, పదవ తరగతిపరీక్షలు రాసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, భీమునిపట్నం కాలేజీని సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, భీమునిపట్నంలో ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ మరియు కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ వంటి తక్షణ ఉపాధి అవకాశాలు పొందే కోర్సుల్లో ఉన్నాయన్నారు. డిప్లమా పూర్తి చేసిన తర్వాత ఇంజనీరింగులో చేరాలనుకునేవారు ఈసెట్ ద్వారా నేరుగా ఇంజనీరింగు రెండో సంవత్సరంలో ప్రవేశాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. పాలిసెట్ దరఖాస్తుకై భీమునిపట్నం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో సంప్రదించాల్సిన నెంబర్లు 9989210028, 9912342045. ఆదివారం 21 నాడు కొత్త అభ్యర్థుల రిజిస్ట్రేషన్‌కై కాలేజి తెరిచే ఉంటాదని తెలిపారు . పరీక్షా కేంద్రములు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (బాలికలకు మాత్రం) 2. ఏయంజి స్కూల్ (బాలుర కొరకు) ఏర్పాటు చేశామని తెలిపారు.

# గెలుపు వైఎస్ఆర్ సీపీదే జగన్ వైపే జనమంతా
### యలమంచిలి వైసీపీ అభ్యర్థి కన్నబాబురాజు



అచ్యుతాపురం :జనమంతా జగన్ వైపే ఉన్నారని ఎన్నికల పలితాల్లో తాను గెలవడం ఖాయమని ,రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని యలమంచిలి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు ) ధీమా వ్యక్తం చేసారు .గురువారం స్థానిక పార్టీ కార్యలయంలో కన్నబాబురాజు వైసిపి నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులతో సమావేశం ఏర్పాటు చేసారు .ప్రజలు మార్పు కోరుకుంటున్నారని జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం ఖాయమన్నారు . వై ఎస్ జగన్ కు వస్తున్న ప్రజాదరణ చూసి టిడిపి నేతలు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు .ఈ సమావేశంలో అదిక సంఖ్యలో నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

సీతంపేట : మన్యంలో జిల్లా కలెక్టర్ జె.నివాస్ బుధవారం పర్యటించారు. సీతంపేట మండలం కుసిమి పీహెచ్‌సీ, సీతంపేటలోని సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. కుసిమిలో ల్యాబ్, సిబ్బంది హాజరు పట్టిక, మరుగుదొడ్లు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు.

# సిఆర్‌పిఎఫ్ చొరవతో ఒంటిపూట బడులకు రవీంద్రభారతి అంగీకారం



విశాఖపట్నం : ఈ మధ్యకాలంలో పెరుగుతున్న అత్యధిక ఉష్ణోగ్రతలు, విద్యార్థుల శారీరక, మానసిక ఒత్తిడులకు గురై అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశమున్నందున మురళీనగర్ రవీంద్రభారతి పాఠశాల యాజమాన్యం తక్షణమే ఒంటిపూట బడులు నిర్వహించాల్సిందేనని చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం చేసిన సూచన మేరకు అంగీకరించారు. మురళీనగర్, మాధవధార, తెన్నేటినగర్, కైలాసపురం ప్రాంతవాసులు తమ పిల్లలకు రెండు పూటలా రవీంద్రభారతి పాఠశాల యాజమాన్యం పాఠశాలలు నిర్వహించడంపై సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి త్వరితగతిన స్పందిం చిన శీతారాం గురువారం రవీంద్ర భారతి పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యా ర్థుల నుండి, తల్లిదండ్రుల నుండి కొంత సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొండు శీతారాం మాట్లాడుతూ మార్చి నెలలో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన ఒంటిపూట బడుల నిర్వహణ-ఉత్తర్వు నెంబర్ ఆర్‌సి నెం.169/ఎఎస్ 1/2018 లోపభూయిష్టంగా ఉందన్నారు. ఈ ఉత్తర్వుల్లో స్పష్టమైన నిబంధనలు లేకపోవడం వల్ల ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు వారికి అనుకూలంగా మలుచుకుని బాలల హక్కులను హరిస్తున్నారన్నారు. అసలు తల్లిదండ్రులు కమిటీలే పాఠశాలల్లో లేనప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులు ఎలా వర్తిస్తాయో అర్థం కావడం లేదన్నారు. తాము జరిపిన చర్చల్లో పాల్గొన్న పాఠశాల అసిస్టెంట్ జనరలు మేనేజర్ జివియస్.మూర్తి, ఒంటిపూట బడులు మాత్రమే నిర్వహిస్తామని అంగీకరించడం బాలల విజయంగా భావిస్తున్నామన్నారు. బాలల హక్కులకు ఎక్కడ భంగం వాటిల్లిన తమ ఫోరం అక్కడ ఉంటుందన్నారు.

## వేద పండిత సదస్యం

విజయనగరం : స్థానిక సంతపేట శ్రీజగన్నాధస్వామి ఆలయంలో కొలువైన శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ఇఒ టి.అన్నపూర్ణ పర్యవేక్షణలో జగన్నాధ సేవా సమితి సహకారంతో వేద విద్వత్ సదస్యం జరిగింది. 15మంది చతుర్వేద పండితులు దీనిలో పాల్గొన్నారు. తితిదే ద్రవిడ వేద అధ్యాపకులు అనంత వెంకట జగన్నాధాచార్య స్వామి , వెంకటరమణాచార్య,పవన్ కళ్యాణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వై.యస్.విజయమ్మ జన్మదినం వేడుకలు



భీమునిపట్నం : వైసీపీ యూత్ ఆద్వర్యంలో వై.యస్. ఆర్.కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు వై.యస్ విజయమ్మ జన్మదినం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి అందరికి పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, బేత. సాయి, కొయ్య.రామక్రిష్ణ, ప్రగాడ.చంటి,మొకర.శంకర్,బాయి. ప్రభాకర్,మొకర.గౌరీశంకర్,ఏరీబాభు, తదితరులు పాల్గొన్నారు

# భారీ మెజార్టీతో అయ్యన్న గెలుపు ఖాయం
### అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్


మాట్లాడుతున్న అయ్యన్న యువసేన అధ్యక్షులు విజయ్

నర్సీపట్నం : నియోజకవర్గంలో అయ్యన్న విజయం తథ్యమని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. గురువారం అయ్యన్న క్యాంపు కార్యాలయంలో విలేకరులతో జరిగిన ఎన్నికల్లో సొంత పార్టీ వారు కొందరు వెన్నుపోటు పొడవటం బాధాకరమన్నారు. అయినప్పటికీ అయ్యన్న మాస్ లీడర్ అని ఎన్ని స్పీడ్ బ్రేకర్లు, అడ్డంకులు వచ్చినప్పటికీ విజయపథంలో అయ్యన్న దూసుకుపోతున్నారని అన్నారు. స్వచ్ఛందంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు అయ్యన్న విజయానికి చేసిన క అషి అనిర్వచనీయం అన్నారు. వారందరికీ తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో అయ్యన్నపాత్రుడు వెంట ఉన్న వారి అందరిని పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు జరిగిన తర్వాత ఎన్నికల్లో అయ్యన్న విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ ప్రారంభించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి, అయ్యన్న విజయానికి కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సమావేశం ఏర్పాటు చేసి సన్మానం చేయాలని నిర్ణయించామన్నారు. చరిత్రలో లో ఒక నియోజకవర్గం నుండి ఒక అభ్యర్థి ఇన్ని సార్లు గెలవడం అన్నది ఎక్కడా జరగలేదన్నారు. అత్యధిక మెజార్టీతో అయ్యన్నపాత్రుడు గెలుపు తథ్యమని అన్నారు. నియోజకవర్గంలో చాలా మంది కార్యకర్తలు, నాయకులు అయ్యన్నపాత్రుడుతొ ఇప్పటివరకు ఎటువంటి లబ్ది పొందకుండా, పనులు చేయించుకోకుండా స్వచ్ఛందంగా కష్టపడ్డారన్నారు. ఈసారి ఎన్నికల్లో టౌన్‌లో అత్యధిక మెజార్టీ వస్తుందని, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం మండలాల్లో గతం కంటే అధిక మెజార్టీ వస్తుందని తెలిపారు. గత మూడు నాలుగు రోజుల నుండి చాలామంది నాయకులు కార్యకర్తలు ఇంటికి వచ్చి కొన్ని అపోహలతో కొంతవరకు పార్టీలోని ముఖ్య నాయకులు వెన్నుపోటు పొడిచారంటూ వాపోయారు. ఎన్ని స్పీడుగా వచ్చినా అయ్యన్న ఎక్స్‌ప్రెస్ అత్యధిక మెజార్టీతో దూసుకు పోతుందన్నారు. వెన్నుపోటు జరిగింది అయ్యన్నపాత్రుడు వద్ద లబ్ధిపొంది, పదవులను, సాయం పొందిన వారు చాలా మంది ఎన్నికల్లో వచ్చారన్నారు. అయితే వారు చిన్న చిన్న నాయకులు అని, వారి ప్రభావం అంతంత మాత్రమే అని, దాని వల్ల పార్టీకి ఎటువంటి నష్టం లేదని, గెలుపు తథ్యమని అన్నారు.

భవిష్యత్తులో కేడర్ అందరికీ ఇది ఒక పాఠంగా భావిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎవరు ఏమిటో తెలుసుకొని ఎన్నికలలో జాగ్రత్త పడవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఎన్నికలలో మహిళలు, వృద్దులు ఎక్కువ మంది ఓటు వేశారన్నారు. నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళలు అధికంగా రావడం శుభ సూచకమన్నారు. మహిళా ఓటర్లు అధికంగా ఓటింగ్‌లో పాల్గనడం, గత ఎన్నికల కంటే ఈసారి పోలింగ్ శాతం పెరగడం చూస్తుంటే గెలుపు ఎంతో అవకాశమన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో 20 వేల 36 కోట్లు నిధులను నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి అయ్యన్నపాత్రుడు తీసుకువచ్చారన్నారు. అదే విధంగా మరణ ఆయన గెలిచిన తరువాత మరిన్ని నిధులను తీసుకువచ్చి నర్సీపట్నం మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పైల గోవిందు, దనిమిరెడ్డి మధు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.1124/2018 in O.S.431/2014**

Between :
Kattika Srilakshmi & 2 others ...Petitioners/Defendants
And
Vasupalli Sathiraju ...Respondent/Plaintiff

**Notice to Respondent :**

**Vasupalli Sathi Raju,**
S/o.Nallayya,
S.V.P Nagar, Kobbarithota,
Visakhapatnam.

You are hereby directed to attend before the above Hon'ble Court on **01-05-2019 at 10:30 A.M.** either by in person or by your pleader by treateing this paper publication as notice, failing which the matter will be decided in ex-parte.

**(By Order of the Hon'ble Court)**
**K.V. SWAMY**
**V. SURYANARAYANA,**
**V. SANTOSH KUMAR**
**Advocates**
# 26-46-2/1, Chaitanyanagar,
Old Gajuwaka,Visakhapatnam,
Cell: 9948295935

**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.1123/2018 in O.S.431/2014**

Between :
Kattika Srilakshmi & 2 others ...Petitioners/Defendants
And
Vasupalli Sathiraju ...Respondent/Plaintiff

**Notice to Respondent :**

**Vasupalli Sathi Raju,**
S/o.Nallayya,
S.V.P Nagar, Kobbarithota,
Visakhapatnam.

You are hereby directed to attend before the above Hon'ble Court on **01-05-2019 at 10:30 A.M.** either by in person or by your pleader by treateing this paper publication as notice, failing which the matter will be decided in ex-parte.

**(By Order of the Hon'ble Court)**
**K.V. SWAMY**
**V. SURYANARAYANA,**
**V. SANTOSH KUMAR**
**Advocates**
# 26-46-2/1, Chaitanyanagar,
Old Gajuwaka,Visakhapatnam,
Cell: 9948295935

## వైభవంగా సత్యదేవుని రత్నగిరి గిరిప్రదక్షిణ

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవుని గిరి ప్రదక్షిణలో భాగంఇ ప్రతీనెల పౌర్ణమి రోజున రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవుడు కొలువైయున్న రత్నగిరి చుట్టూ భక్తులు చేస్తున్న గిరిప్రదక్షిణ గురువారం అత్యంత వైభవంగా సాగింది.దాదాపు 8 కిలోమీటర్లు సాగే ఈ గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో ప్రతీనెలా అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం పౌర్ణమి ఘడియలు ప్రవేశించిన పిదప వ్రత పురోహిత బృందం,గ్రామస్తులు, సుమారు 100 మంది స్వామివారి తొలిపావంచాల వద్ద కొబ్బరికాయలు కొట్టి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రత్నగిరి,సత్యగిరి ల చుట్టూ మంత్రోచ్ఛారణలతో, సత్యదేవుని నామస్మరణలతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందికొండ శేషగిరి,నాగాభట్ల.సుబ్రహ్మణ్య లక్ష్మీ నారాయణ,సవితాల వీరవెంకట రమణ,ఆకొండి విజయ,కేతవరపు.వాసు,దేవులపల్లి. సూర్య నారాయణ, సూరిభట్ల ప్రసాద్ శర్మ,ఆకొండి రామమూర్తి, దారివేముల.శ్రీకాంత్ శర్మ ,తాతపూడి.మణికంఠ,కొంపెల్ల నారాయణ మూర్తి అధిక సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రత్నగిరి రాములోరి వనవిహారోత్సవం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో క్షేత్ర పాలకులు శ్రీరామ చంద్రమూర్తి వారి కళ్యాణోత్సవాలలో భాగంగా వన విహారోత్సవం కన్నుల పండుగగా జరిగింది. కొండ దిగువున ఉద్యానవనము నందు రాములవారి వివాహనికి పెద్దలుగా వ్యవహరించిన సత్యనారాయణ స్వామి అనంత లక్ష్మీ అమ్మవార్ల సమక్షంలో సీతారామచంద్రమూర్తి వార్లను మంగళ వాయిద్యాలు వేద మంత్రోచ్ఛారణలతో వన విహారోత్సవానికి ఊరేగింపుగా తీసుకువచ్చి సుగంధ భరిత పుష్పాలతో నయన మనోహరంగా అలంకరించిన సింహాసనంపై వేంచింపచేసి రామచంద్రమూర్తి సీతా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి వన విహారానికి సంబంధించిన మంత్రాలతో పూజలు చేసి నీరాజన మంత్ర పుష్పాలు సమర్పించి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమములు ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ, పురోహితులు నాగాభట్ల కామేశ్వర శర్మ, ముత్య సత్యనారాయణ శర్మ, పాలంకి చిన పట్టాభిరామమూర్తి , వేద పండితులు కపిలవాయి రామశాస్త్రి ,ముష్టి కామశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.వి.సురేష్ బాబు, సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు, పి.ఆర్.ఓ.తులా రాముడు ,తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 20వ తేదీన అప్పన్న శ్రీ పుష్పయాగం



సింహాచలం :శ్రీ సింహాద్రి అప్పన్న కళ్యాణోత్సవాలలో భాగంగా నిర్వహించు అత్యంత ప్రధానఉత్సవం స్వామివారి పుష్పయాగం కార్యక్రమం 20 వ తేదీనాడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముందుగా శనివారం ఉదయం 11 గ ల నుండి మద్యాన్నం 2 :30 గం ల వరకు ఆలయంనందు మహాసంప్రోక్షణ ,ఆరాధన ,విశేష మములు ,బాలభోగం ,మంగళాశాసనం ,రాజభోగం మొదలగు విశేషకార్యక్రమములు స్వామివారికి జరపనున్న నేపథ్యంలో ఆ సమయములో భక్తులకు దర్శనములు లభించవని .కార్యక్రమములు అనంతరం సాయంత్రం 6 గం ల వరకు యధావిధిగా స్వామివారిదర్శనములు భక్తులకు లభించునున్నాయి.

సాయంత్రం 6 గం లకు స్వామివారికి ఆరాధన,శ్రీ పుష్పయాగం జరపనున్నారు కావున సాయంత్రం 6 గం ల తరువాత దర్శనములు లభించవని మరుసటిరోజు ఉదయం యధావిధిగా దర్శనములు లభించునని ఆలయ వర్గాలు తెలియజేశారు.

## సత్యదేవుని హుండీ ఆదాయము రూ.62.62 లక్షలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీలు లెక్కింపు గురువారం నిర్వహించారు.గడచిన 20 రోజులుకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.62,62,558,/-( అరవై రెండు లక్షల, అరవై రెండు వేల,ఐదు వందల యాభై ఎనిమిది రూపాయలు) రాగా బంగారం 23 గ్రాములు,వెండి 350 గ్రాములు,యుఎస్ఏ కరెన్సీ 181 డాలర్లు,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సెంట్రల్ బ్యాంక్ 325 దిర్హమ్స్,బ్యాంక్ ఆఫ్ యుగంధ 2,000 చిల్లింగ్స్,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమెన్ 600 బేస.మలేషియా11 రింజిట్, ఆస్ట్రేలియా 215 డాలర్లు మరియు రద్దయిన కరెన్సీ రూ.8,500/-లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఈవో ఎం.వి.సురేష్ బాబు,చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏసి.ఈరంకి. జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు, పాలకమండలి సభ్యులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు మరియు విశాఖపట్నంకు చెందిన శ్రీహరి సేవా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాం ఇసుక రీచ్ మూసివేత



శ్రీకాకుళం: శ్రీకాకుళం మండలం పొన్నాం ఇసుక రేచ్ ను మూసి వేయడం జరిగిందని గనుల శాఖ సహాయ సంచాలకులు సి హెచ్.సూర్య చంద్ర రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయి కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. 50 వేల క్యూబిక్ మీటర్ల నిలువకు పర్యావరణ అనుమతులు గతంలో లభించిందని అన్నారు. ఈ రీచ్ ను విశాఖపట్నం నగర అవసరాలకు కేటాయింపు జరిగిందని చెప్పారు. మొత్తం నిల్వలు పూర్తి కావడంతో రీచ్ ను మూసివేయడం జరిగిందని అన్నారు. రీచ్ లో అనధికార తవ్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అయినా ఈ ప్రాంతాల నుంచి ఆగని ఇసుక త్రవ్వకాలు.. రాత్రి గం.8 నుంచి ఉదయం గం.5 వరకు యధేచ్ఛగా వందలాది లారీల ఇసుక అక్రమ రవాణా.. పొన్నాం, నవనంబడు, మడపాం పరిసర ప్రాంతాలు.అదే విధంగా. ఎచ్చెర్ల మండలం పరిధిలోని పాలాగ్రహారం ఆమదాలవలస మండల పరిధి గోపినగరం, తోటవాడ తీరం అలాగే దూసి, తోగరాం, కొత్తవలస, నిమ్మట్ తొర్లు వాడ, గ్రామ పరిసరాలు నుంచి నాగావళి నది నుంచి ప్రతీ రోజా 100 లకొద్ది ఇసుక లారీలు అక్రమం గా మధురవాడ విశాఖ పట్నం వద్ద నిలువ చేసి విశాఖ భవన నిర్మాణాలకు కోట్లలో వ్యాపారం.. పోలీస్ రెవిన్యూ మీడియా కు మమ్ముళ్ళు రూపంలో ఇస్తాను అంటూ లారీ కి రూ.500 చొప్పున్న వసూలు చేస్తున్న మధురవాడ లారీ సంఘ అధ్యక్షుడు.. మరియు జిల్లాకు చెందిన ఓ పోలీస్..విచిత్రం ఏమిటంటే పోలీస్ పేరు చెబితే కొంతమంది రెవిన్యూ, పోలీస్, ఎఱఅవం అధికారులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ లను రాజమార్గంలో విడిచిపెడుతు...ప్రభుత్వ ఆదాయం గండికొడుతున్న వైనం...ఇసుక లారీల నుంచి అక్రమ కలెక్షన్ ల ముసుగులో ఎఱఅవం శాఖ.. ఇది నిన్న, మొన్న కాదు.. ఈరోజు రేపు నిరంతర ప్రక్రియ..ఎఱఅవం శాఖ ఉద్యోగుల అక్రమార్జనకు ఇది కల్ప వృక్షం.. నదీ గర్భాలను ఇసుకాసురులు దోచేస్తున్నవైనం.. కోట్లలో అక్రమ వ్యాపారం... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా ఉచిత ఇసుక విధానం ప్రకటించినా. రాత్రుళ్ళు యధేచ్ఛగా నదీ గర్భాల నుంచి ఇసుకను యంత్రాలు ద్వారా తోడేస్తున్న.. చూసీ చూడనట్లు సంబంధిత శాఖలు ఎందుకు మౌనం వహిస్తున్నాయి అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# అంధత్వ నివారణ లక్ష్యం

### ఉచిత కంటి వైద్య శిబిరానికి 65 వేలు విరాళం

### రొటేరియన్ శ్రీనివాస్ బాబా ఔదార్యం



కాకినాడ: అంధత్వ నివారణ లక్ష్యంగా చేస్తున్న కృషిలో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ రీజినల్ చైర్మన్ పెంకె శ్రీనివాస్ బాబా అన్నారు. కాకినాడ రూరల్ తూరంగి ప్రాంతంలోని డ్రైవర్స్ కాలనీలో ప్రత్యేకంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించిన సందర్భంగా ఆపరేషన్ అవసరం అయిన సుమారు 30 మందికి అయ్యే ఖర్చు నిమిత్తం సుమారు 65 వేల రూపాయల విరాళాన్ని పెంకె శ్రీనివాస్ బాబా అందజేశారు. కిరణ్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో వంద మందికి కళ్ళజోళ్ళు, 30 మందికి కు సిఫార్సు చేశారు.డాక్టర్ భవ్య సురేష్, మురళి, దాసరి సత్తిబాబు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన



కాకినాడ : అగ్నిమాపక వారోత్స వాలు పురస్కరించుకొని గురువారం సర్పవరం ,ఆటోనగర్ సమీపంలోగల టైకి ఇండ్రస్ట్రీస్, కర్మాగారాలలో జరుగుతన్న అగ్ని ప్రమాదాలు, నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అగ్నిమాపక అధికారి ఎం.రాజా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ప్రయోగాత్మ కంగా నిర్వహించి వివరించారు. రసాయనాలు లీకైనప్పుడు,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది,యాజమాన్యం తీసుకోవలసిన రక్షన చర్యలు అవలంబించవలసిన పద్ధతులుపై పూర్తి అవగాహన కల్పించారు.అలాగే గోడపత్రికలు వేసి ,కరపత్రాలుపంపిణీ చేసారు.ఈ అవగాహన కార్యక్రమంలో కర్మాగార మేనేజింగ్ డైరెక్టర్ సత్య శ్రీనివాస్,ఈహెచ్ఎస్ మేనేజర్ మధుసూధన రెడ్డి,లైజనింగ్ మేనేజర్ ఉదయ భాస్కర్ , సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వాహణలో అలసత్వం వహించవద్దు

### అదనపు కమీషనర్ నరసింహరావు



కాకినాడ: కాకినాడ నగరలో పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వంవహించరాదని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సిహెచ్ నాగ నరసిహ రావు అన్నారు.పారిశుద్ధ్య నిర్వహణ తనిఖీలలో భాగంగా గురువారం 12,13,14 సర్కిల్ నరసన్న నగర్,మెహర్ నగర్ 47వ డివిజన్‌లలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ టిబిఆర్ ఏజన్సీల నిర్వహణ,ఇంటింట చెత్త సేకరణ క్రమంగా నిర్వహించాలన్నారు.అలాగే పరిశరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మురుగు కాలుల ద్వారా సక్రమంగా పారునట్లు ఎప్పటి కప్పుడు డ్రైన్‌లలో పూడికలు తీయాలన్నారు. సుబ్బయ్యహోటల్, ద్వారకానగర్ పరిధిలో ఏజన్సీ వారి యొక్క శానిటేషన్ సిబ్బంది పనివేళలు,వారు పనిచేయుచున్న ప్రదేశములలో శానిటేషన్‌తీరు తనిఖీ చేసి తగు సూచనలు చేసారు.పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీలలో శానిటరీ సూపర్ వైజర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయుసి



యలమంచిలి, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తింగా మున్సిపల్ పెడరేషన్ (ఏఐటియుసి) పిలుపు మేరకు యలమంచిలి మన్సిపల్ కార్మికులు నిరసన తెలిపి కమిషనర్ సింహచలం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్సిపల్ కార్మికుల యూనియన్ (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ మాట్లాడుతూ గతం ప్రభుత్వం ప్రకటించిన ఏరియర్స్ 50 శాతం ఇచ్చారు మిగిలిన 50 శాతం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులు సం॥నికి 15 రోజులు సెలవులు అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు గతంలో ఇచ్చిన జీతం పెంపు హమీని అమలు చేయ్యాలని, కార్మికులు యొక్క అపరిష్కరుతంగా ఉన్న సమస్యలు పరిష్కారించాలని వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో యునియన్ సభ్యలు సిహెచ్. వెంకటరమణ, పెంటయ్య, సిహెచ్. అన్నవరం, టి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా పీవీ సురేష్ జన్మదిన వేడుకలు



ములగాడ: ప్రముఖ సంఘసేవా కర్త చారిటబుల్ ట్రస్ట్ అధినేత పివి సురేష్ జన్మదిన వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరుపుకున్నారు ఇదే తరహాలో ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా పీవీ సురేష్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ అందరికీ పంచిపెట్టారు అనంతరం పారిశ్రామిక ప్రాంతంలో అనేక చోట్ల ఆయన పేరుమీద చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతోమంది దాహన్ని తీరుస్తున్నారు ఇదేవిధంగా గురువారం మధ్యాహ్నం అనాధ పిల్లలకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆయన చేతుల మీదగా వారికి వస్త్రాలను మరియు నిత్యవసర వస్తువులను అందించారు పీవీ సురేష్ అభిమానులు మాట్లాడుతూ పీవీ సురేష్ సేవలు పీవీ సురేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఇదేవిధంగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది ది అనాధ పిల్లలకు పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని ఎటువంటి కష్టం వచ్చిన ఆయన ముందుండి నడిపించే వ్యక్తి ఒక పీవీ సురేష్ అన్నారు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున రక్త శిబిరాన్ని ఏర్పాటు చేసి ఎంతోమంది ప్రాణాలు పడుతున్నారని అందుకే మా పారిశ్రామిక ప్రాంతంలో ప్రజలందరికీ పివి సురేష్ సుపరిచితుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో పివి సురేష్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పు వైఎస్ఆర్‌సీపీ వైపే

### యలమంచిలి వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త కన్నబాబు రాజు



యలమంచిలి, యలమంచిలి పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ ప్రధాన కార్యాలయాల్లో గురువారం సాయంత్రం యలమంచిలి వైసిపి సమన్వయకర్త కన్నబాబు రాజు అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కన్నబాబు రాజు మాట్లాడుతూ ఈ నెల 11వ తారీఖున జరిగిన ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు, పార్టీ అభిమానులకు పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ప్రతి కర్తకర్తల కష్టము ఊరికినే పోదు అని అన్నారు. నియోజకవర్గము మొత్తం 15000 నుండి 20000 మెజారిటితో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోదెపు గోవింద, పట్టణ నాయకులు బొద్దపు యర్రయ్యదొర, బెజవాడ నాగేశ్వరరావు, కస్పా రవికుమార్, కొఠారు కొండబాబు, ఆడారి రాధాకృష్ణ, దూళి నర్శింహమూర్తి, మడగల సత్యనారాయణ, శివ, బొద్దపు లక్ష్మి, పడాల శ్రీను, ఉప్పలూరి కిరణ్ కుమార్, రాయి సతీష్, వాడిశల శ్రీనివాసరావు, బాబ్జి, లాలం రాము, బలిరెడ్డి శ్రీనివాసరావు, శంకరరావు, లక్ష్మణరావు, కుమార్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోత్స్న కుటుంబ సభ్యులను పరామర్శించిన నన్నపనేని రాజకుమారి



ములగాడ: ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బీటెక్ విద్యార్థి సింగంపల్లి జ్యోత్స్న మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని అనుమానాలు వీడాలంటే పోలీసులు ఎలాంటి ఒత్తిడిలకు లోనవకుండా సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు ఇందులో భాగంగా పారిశ్రామిక ప్రాంతం 49 వ వార్డు జనత కాలనీ లో నివసిస్తున్న జ్యోత్స్న కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ పోలీసులు కేసును చాలెంజింగ్ గా తీసుకుని నిజాలు బయటకు రాబట్టాలని కోరారు మహిళలపై జరుగుతున్న ఇలాంటి దాడులకు ప్రభుత్వం బాధ్యత వహించి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు గతంలో ఇలాంటి కేసులు నమోదు అయినప్పటికీ మహిళల పట్ల అత్యాచారాలు తగ్గలేదని లైంగిక దాడులకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు విధించాలని హెచ్చరించారు జ్యోత్స్న కేసు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసు పురోగతిని ఆశిస్తున్నామని దోషులు ఎలాంటి వారైనా చట్టం నుంచి తప్పించుకొనుటకు వీలు లేకుండా చేసి వారిని కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు

## ఏప్రిల్ 30 లోగా ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నులను చెల్లించి 5 శాతం రాయితీ

### - కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: 2019-20 సంవత్సరంనకు మొదటి, రెండవ అర్ధ సంవత్సరం మొత్తం ఇంటిపన్ను మరియు ఖాళీ స్థలం పన్ను ఒకే విడత చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ఉంటుందని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ప్ర జ ల సౌకర్యార్ధం అన్ని జోనల్ కార్యాలయాలందుగల సౌకర్యం కేంద్రాలు జివియంసి ప్రధాన కార్యాలయం నందు గల సౌకర్యం కేంద్రం మరియు మీ సేవ కేంద్రాలు అన్ని ప్రభుత్వ సెలవులందు తెరచి ఉంచబడునని తెలిపారు. 19 వ తేది శుక్రవారం గుడ్ ఫ్రైడే , 21 వ తేది మరియు 28వ తేది ఆదివారాలలో పనిచేస్తాయని, పన్నులను చెల్లించవచ్చునని పేర్కొన్నారు. కావున ప్రజలు సదరు విషయాన్ని గమనించి 5 శాతం పన్ను రాయితీతో పన్నులు చెల్లించి జివియంసి సంస్థ పురోగతికి తోడ్పడవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు.

# నిప్పుల కొలిమి ఉత్తరాంధ్ర!



## కోస్తా, సీమ జిల్లాల్లో చిరుజల్లులు పడే అవకాశం

అమరావతి: వేసవి ఆరంభానికి ముందే ప్రచండ భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండ తీవ్రతకు ప్రజలు బయటికి రావాలంటేనే జంకుతున్నారు. ప్రత్యేకించి- వృద్ధులు, చిన్నారులు అల్లాడుతున్నారు. ఉదయం 10 గంటలకే ఎండ మంట పుట్టించేస్తోంది. ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉత్తరాంధ్రలో ఎండ తీవ్రత మరింత అధికంగా ఉంటోంది. రెండు రోజులుగా ఉష్ణోగ్రతలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సాధారణం కంటే రెండు డిగ్రీల మేర అధికంగా పగటి ఉష్ణోగ్రత నమోదవుతోంది. కోస్తా, రాయలసీమల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలో పోల్చుకుంటే కోస్తా జిల్లాల్లో ఎండ వేడి కాస్త తక్కువే. ఈ ఏడాది కోస్తాలో కూడా వేడి తీవ్రత ఎక్కువగా నమోదవుతోంది.



ఉత్తరాంధ్రలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు నిప్పుల కొలిమిలా తయారయ్యాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా ఎండ మాడు పగులగొడుతోంది. శ్రీకాకుళం జిల్లా హిరమండలంలో 44.7, విశాఖపట్నం శివార్లలోని ఆనందపురంలో 43.9, విజయనగరం జిల్లా సాలూరులో 43.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతవారణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తాలో మిగిలిన చోట్ల కూడా ఎండ తీవ్రత కొనసాగింది. కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల 40 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అన్నారు. అత్యధికంగా తిరుపతిలో 42.6, కర్నూలులో 42.1 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. మరో 24 గంటల్లో ఎండలు ఇలాగే కొనసాగుతాయని వెల్లడించారు. ఆ తర్వాత కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, దీంతో ఎండ తీవ్రత స్వల్పంగా తగ్గుతుందని చెప్పారు. ఎండ తీవ్రతకు రోజువారీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణు లు హెచ్చరిస్తున్నారు.

గత ఏడాదితో పోల్చితే ఈ సారి ఎండల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వడగాలులు వీచే ప్రమాదం ఉందని, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది కూడా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 46 నుంచి 47 డిగ్రీల వరకు నమోదవుతుందని అంచనా వేస్తున్నారు.

# వాహనదారులకు హెచ్చరిక.. స్టికర్ ఊడిపోద్ది..! పోలీసు పేరు ఉంటే సీజ్



హైదరాబాద్ : హెల్మెట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్ రూట్‌లో రావడం, సిగ్నల్ జంపింగ్, అతివేగం వంటి తప్పిదాలు చేసి చలాన్ల నుంచి తప్పించుకోడానికి వాహనదారులు అడ్డదారులు తొక్కుతున్నారు. అందుకోసం ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాల్లో పనిచేసే వారు వాహనాలపై తాము పనిచేసే విభాగానికి సంబంధించి స్టికర్లను అడ్డగోలుగా అంటిస్తున్నారు. దాంతో కొన్ని సందర్భాల్లో వెహికిల్ నంబర్ సరిగ్గా కనిపించడం లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం నంబర్ ప్లేట్‌పై నంబర్ తప్ప ఎలాంటి రాతలూ ఉండొద్దు.

**నంబర్ ప్లేట్లపై దృష్టి**

నగరంలో చోరీలు, మొబైల్, చైన్‌స్నాచింగ్‌లు అక్కడక్కడా జరిగిన హత్యల్లో నిందితులు ఉపయోగించిన వాహనాల నంబర్ ప్లేట్లను టాంపరింగ్ చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తిస్తున్నారు. చాలాచోట్ల నేరస్తులు ఒకే నంబరును ఒకటికి మించి వాహనాలకు వాడుతున్నారు. ఈ నేపథ్యంలో నెంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ద ృష్టి సారించారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి స్టికర్లను తొలగిస్తున్నారు.

**ముందుగా 'పోలీస్' స్టికర్లే**

స్టికర్ల తొలగింపు కార్యక్రమంలో భాగంగా ముందుగా పోలీస్ అని రాసిన స్టికర్లను తొలగిస్తున్నట్లు ట్రాఫిక్ ఉన్నతాధికారులు తెలిపారు. పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిలో చాలా మంది తమ వ్యక్తిగత వాహనాలపై పోలీస్ అనే స్టికర్‌ను అంటించుకుంటున్నారు. అలాంటి వాహనాలను గుర్తించి స్టికర్లు తొలగిస్తున్నారు. సొంత వాహనాలపై పోలీస్ అని స్టికర్‌ను అంటించుకోవడం చట్టవిరుద్ధమని, అలాంటి స్టికర్లను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అడిషనల్ సీపీ ట్రాఫిక్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో పోలీస్ స్టికర్ పెట్టుకున్న 104 మందిపై కేసులు నమోదు చేశారు. మరో 147 వాహనాలకు స్టికర్లను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారెవరైనా ఉపేక్షించేది లేదని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 243 పోలీసు వాహనాలపై చలాన్లు విధించామని అనిల్‌కుమార్ తెలిపారు. వాహనాలపై ప్రెస్, అడ్వకేట్, డాక్టర్, ఆర్మీ, పోలీస్ అనే స్టికర్లతోపాటు వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు తమ శాఖల పేర్లను రాసుకోవద్దన్నారు.

**నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్**

కొందరు నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్ కూడా చేస్తున్నారు. నంబర్ సరిగ్గా కనిపించకుండా, లేదా ప్లేట్‌ను టాంపరింగ్ చేయడం వంటి చర్యలతో ట్రాఫిక్ అధికారులను బోల్తా కొట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిపై అధికారులు గతంలో కఠిన చర్యలు తీసుకున్నారు. ట్యాంపరింగ్ చేసిన వాహనదారుల పని పట్టి వారి నుంచి అధిక మొత్తంలో జరిమానా వసూలు చేశారు. రిజిస్ట్రేషన్ నంబర్ సక్రమంగా రాయకపోవడం, నంబర్ ప్లేట్‌పై ఇష్టానుసారంగా రాతలు రాయడం, నంబర్ సరిగ్గా కనిపించకుండా తుడిచేయడం, నంబర్ ప్లేట్‌ను మలిచి నెంబర్ సరిగా కనపడకుండా చేయడం ఇవన్నీ చట్టరీత్యా నేరాలే. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత ఏడాది కాలంలో నంబర్ ప్లేట్లు ట్యాంపరింగ్ చేసిన 70వేలకు పైగా వాహనాలపై చర్యలు తీసుకున్నారు.

# సెల్‌ఫోన్ వాడకానికి చెప్పు దెబ్బ..!

ముంబై : మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటారు. సమాజానికి పనికొచ్చే ఫొటోలు, వీడియోలు తన ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేస్తుంటారు. వాట్సాప్ వండర్ బాక్స్ అనే హ్యాష్ ట్యాగ్ తో వండర్ ఫుల్ ఫొటోలు, వీడియోలు షేర్ అవుతుంటాయి. చాలామంది నెటిజన్లు కూడా తమ దృష్టికి వచ్చిన కొత్త కాన్సెప్టులు గానీ, చిత్రవిచిత్రమైన ఫొటోలు, వీడి యోలు వాట్సాప్ వండర్ బాక్స్ కు షేర్ చేస్తుంటారు. తాజాగా ఆనంద్ మహీంద్రా పోస్ట్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. సెల్‌ఫోన్ వాడకం



విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఆయన ట్విట్టర్ లో పెట్టిన ఫొటో ఆలోచింపజేసే విధంగా ఉంది. చెప్పులను పోలి ఉండే కవర్లు సెల్‌ఫోన్లకు సరిగ్గా సూట్ అవుతాయని.. ఎక్కువ మొబైల్స్ వాడకుండా ఇవి ఉపయోగపడతా యన్నట్లుగా పేర్కొన్నారు. ఇలాంటి కవర్లను ఫోన్లకు పెట్టుకుంటే మొబైల్ వాడే ప్రతిసారి చెప్పుతో కొట్టుకున్నట్లు అనిపించి వాడకం తగ్గుతుందేమో అనేది ఆయన అంతరంగం. వాస్తవానికి ఈ ఫొటో జనవరి 27వ తేదీన పోస్ట్ చేసినప్పటికీ.. ఇటీవలి కాలంలో బాగా వైరలయింది. ఆనంద్ మహీంద్రా పెట్టిన ఈ పోస్టుకు భిన్నరకాలుగా నెటిజన్లు కామెంటుతున్నారు. ప్రియ అనే యువతి రీట్వీట్ చేస్తూ పోస్ట్ చేసిన ఫొటో.. ఫోన్ వాడకం ఎంతలా పెరిగిందో కళ్లకు కడుతోంది. 2007లో మనిషి చేతిలో మొబైల్ ఫోన్ బందీగా ఉంటే, ఇప్పుడు మొబైల్ గుప్పిట్లో మనిషి బందీ అయ్యాడు అనేది ఆమె కాన్సెప్ట్.

# చిత్రభాను

## ఇలా వచ్చారు.. అలా వెళ్లారు..!

**కెమెరా, యాక్షన్, మేకప్, ప్యాకప్ అంటూ సినీ తారల జీవితం జోరుగా సాగేది కొన్నేళ్లే. ప్రేక్షకుల ఆదరణ, అభిమానం ఉంటే తప్ప ఇక్కడ దశాబ్దాలపాటు రాణించడం కష్టమనే చెప్పాలి. కథానాయకుల విషయం ఏమో కానీ కథానాయికలు వెలిగేది మాత్రం కొన్నిరోజులే. మెరుపు తీగల్లా వచ్చి పోయిన ముద్దుగుమ్మలు చాలా మంది ఉన్నారు. కొందరు అవకాశాలు లేక వెండితెరకు దూరమైతే... మరి కొందరు పెళ్లి తర్వాత నటనకు దూరమయ్యారు. కానీ తొలి సినిమాతో సూపర్‌హిట్ అందుకుని తర్వాత కనిపించని నటీమణులు చాలా మందే ఉన్నారు. అన్షు, రిచా పల్లోడ్, అనురాధ మెహతా, నేహ లాంటి నాయికలు తొలి సినిమాతోనే ఆకట్టుకున్నారు. తర్వాత కనిపించలేదు. ఇలా టాలీవుడ్‌లో మెరిసిన భామల జాబితా ఓ సారి చూస్తే..**

**అన్షు**



నేను నేనుగా లేనే నిన్నమొన్నలా లేనిపోని ఊహల్లో ఏమిటో ఇలా.. అంటూ మన్మథుడు సినిమాలో నాగార్జున తన ప్రేయసిని చూసి మైమరచి పాడారు. ఆమే అన్షు. 2002లో మన్మథుడు హిట్ తర్వాత ఆమె ప్రభాస్ రాఘవేంద్రలో నటించారు. తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. పెళ్లి అయ్యాక అన్షు లండన్‌లో స్థిరపడ్డారు. ఈ దంపతులకు ఆడ శిశువు జన్మించింది.

**ఆర్య భామ**



2004లో ఆర్యతో నటిగా అరంగేట్రం చేసింది అనురాధ మెహతా. ఈ సినిమా మంచి విజయం అందుకుంది. అయితే ఆ విజయం ఆమెకు పెద్దగా సాయం చేయలేదు. ఆ సినిమా తర్వాత అల్లరి నరేష్, ఆర్యన్ రాజేశ్ కలసి చేసిన నువ్వంటే నాకిష్టంలో నటించారు. 2007లో మహారాజశ్రీ, వేడుక లాంటి సినిమాల్లో నటించారు. అయితే వేటిలోనూ ఆమెకు సరైన గుర్తింపు లభించలేదు. తర్వాత ఆమె పూర్తిగా నటనకు దూరమయ్యారు.

**నువ్వేకావాలి చిన్నది**



నువ్వే కావాలి సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది నటి రిచా పల్లోడ్. ఆ సినిమా విజయంతో రిచాకు ఛాన్స్‌లు వరుస కట్టాయి. దీంతో వరుసగా చిరుజల్లు, హోలీ, ఇంకోసారి లాంటి సినిమాల్లో నటించారు. అవేవీ ఆమెకు విజయాన్ని అందించలేదు. తర్వాత నటనకు దూరమైన రిచా వివాహం చేసుకున్నారు. ఓ బాబుకు జన్మనిచ్చారు.

**అందాల బ్యాంబ్**



నితిన్ దిల్‌తో కుర్రకారు దిల్‌లో తిష్ఠ వేసిన అందం నేహా బ్యాంబ్. ఆ తర్వాత జగపతిబాబు అతడే ఒకసైన్యం, శివ బాలాజీ దోస్త్ సినిమాల్లో నటించిన ఆమె.. బొమ్మరిల్లులో అతిథి పాత్రలో కనిపించారు. 2009లో ఓ టీవీ సీరియల్‌లో ప్రధాన పాత్ర పోషించారు. 2007లో ఆమె రిషిరాజ్ ఝవేరీని వివాహం చేసుకున్నారు. గత ఏడాది సెప్టెంబరులో వీరికి ఆడశిశువు జన్మించింది.

**వ్చ్.. భాను**



అల్లు అర్జున్ వరుడు (2010) సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన నటి భానుశ్రీ మెహ్రా. సినిమా ప్రచారం కోసం ఈమెను ప్రచారంలో పెద్దగా చూపించలేదు. ఆ తర్వాత అవకాశాలు లేక ఆమె ఎవరికీ కనిపించలేదు. గోవిందుడు అందరివాడేలేలో అతిథి పాత్రలో కనిపించారు. బ్రదర్ ఆఫ్ బొమ్మాలి, అలా ఎలా సినిమాల్లో నటించినా బ్రేక్ రాలేదు.

**ఓయ్ భామ**



జగదేక వీరుడు అతిలోక సుందరి, కిల్లర్, నిప్పురవ్వ తదితర చిత్రాలతో బాలనటిగా మెప్పించింది షామిలీ. ఆ తర్వాత 2009లో ఓయ్ చిత్రంతో కథానాయికగా పరిచయమైంది. ఈ సినిమాతో ఆమెకు వరుస అవకాశాలు దక్కుతాయని అందరూ అనుకున్నారు. కానీ అనుకున్నది జరగలేదు. ఆమె గత ఏడాది అమ్మమ్మగారిల్లులో కనిపించారు. ఈ సినిమాతో హీరోయిన్‌గా సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేద్దామనుకున్న షామిలీకి నిరాశే ఎదురైంది.

**చిరుత చికితా**



రామ్‌చరణ్ చిరుత (2007) సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి నేహా శర్మ. సినిమాలో ఆమె యాటిట్యూడ్‌కి మంచి మార్కులే పడ్డాయి. ఈ సినిమా తర్వాత ఆమె వరుణ్ సందేశ్‌కు జోడీగా కుర్రాడులో నటించారు. కానీ ఈ సినిమా విజయం సాధించలేదు. దీంతో ఆమె అలా అలా టాలీవుడ్‌కు దూరమయ్యారు.

**అందాల పంజా విసిరి..**



ఫెమినా మిస్ ఇండియా -2007 కిరీటం గెలుచుకున్న అందాల భామ సారా జేన్ డయాస్. పవన్ కల్యాణ్ పంజా (2011)తో టాలీవుడ్‌కు పరిచయమైంది. ఈ సినిమా ఘోర పరాజయం పాలవ్వడంతో ఆమె తర్వాత ఇక్కడ రెండో ప్రాజెక్టుకు సంతకం చేయలేదు. బాలీవుడ్‌లో ఒకటి రెండు సినిమాల్లో కనిపించింది.

**బంగారం భామ**



పవన్ కల్యాణ్ బంగారం (2006) సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన నటి మీరా చోప్రా. ప్రియాంక చోప్రాకు దగ్గరి బంధువైన మీరా ఆ తర్వాత వాన, మారో, గ్రీకు వీరుడు సినిమాలో సందడి చేశారు. ఈ సినిమాలేవీ ఆమెకు విజయాన్ని అందించలేదు. దీంతో సినిమాలకు దూరమయ్యారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు శరత్ బాబు



సింహాచలం :శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారిని తెలుగు సీనియర్ నటుడు శరత్ బాబు గురువారం దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న ఆయనకి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.

బేడా ప్రదిక్షణ, కప్పస్థంబ ఆలింగనం గావించారు. అనంతరం అంతరాలయంలో అర్చక స్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేక అర్చనలు చేసారు. అనంతరం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకున్న వీరికి ఆలయ వైదికులు వేద అశీర్వచనం పలుకగా ఆలయ ఏఈఓ ఆర్ వి ఎస్ ప్రసాద్ వీరికి స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

### - మే 1లోపు ఓటర్ల లిస్టు

### - మున్సిపాలిటీలకు అధికారుల ఆదేశం



అమరావతి : రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల ప్రక్రియను మొదలు పెట్టాలని, దీనిలో భాగంగా మే1 నాటికి ఓటర్ల లిస్టులు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈమేరకు పట్టణాభివృద్ధిశాఖ అధికారులు అన్ని అర్బన్, లోకల్ బాడీలకు ఆదేశాలిచ్చారు. జూన్ ఒకటో తేదీతో ప్రస్తుత పాలకవర్గాల గడువు ముగియనుండటంతో నిబంధనల ప్రకారం తాము చేయాల్సిన ప్రక్రియను పూర్తి చేస్తున్నామని పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కన్నబాబు తెలిపారు. విశాఖ మున్సిపాలిటీకి సంబంధించి కోర్టులో కేసు ఉందని, అయినా తాము చట్ట ప్రకరాం చేయాల్సిన పని చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. అనంతరం ఎన్నికల కమిషన్ ఇచ్చే ఉత్తర్వుల మేరకు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. దీంతో పాటు ఎన్నికల ప్రక్రియకు సిద్ధం చేసుకోవాల్సిన అంశాలపై ప్రొఫార్మా పంపించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, నాలుగు సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీలు, ఏడు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలూ ఉన్నాయి. వీటితోపాటు మొదటిగ్రేడు మున్సిపాల్టీలు 13, సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీలు 25, థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీలు 23, నగర పంచాయతీలు 25 ఉన్నాయి.

మొత్తం 110 మున్సిపాలిటీలు రాష్ట్రంలో ఉన్నాయి. వీటిల్లో గుంటూరు కార్పొరేషన్‌పై కేసు నడుస్తోంది. దీంతో అక్కడ ఎన్నికలు నిర్వహించలేదు. అయినా చట్ట ప్రకారం కాల పరిమితి తీరిపోయిన నేపథ్యంలో తాము చేయాల్సిన నిబంధనల ప్రకారం చేస్తున్నామని కన్నబాబు వివరించారు. ఈ మేరకు అన్ని అర్బన్ లోకల్‌బాడీలకు సర్క్యులర్ పంపించామని పేర్కొన్నారు.

## భూగర్భ పనులు త్వరితగతిన పూర్తిచేయండి

- పనుల తీరుతెన్నులపై కమిషనర్‌తో సమీక్ష
- రెండు రోజుల్లో పనులపై రిపోర్టు సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ భాస్కర్



విశాఖ సిటీః భూగర్భ కేబుల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ కె. భాస్కర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్‌లో కేబుల్ పనుల తీరుతెన్నులపై జివిఎంసి కమిషనర్ హరినారాయణన్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ప్రాంతాలలో రోడ్లను తవ్వి పనులను సగంలో ఆపివేసి వాహనదారులకు ఇబ్బందులను గురిచేస్తున్నారని, వెంటనే కేబుల్ వైర్లను ఏర్పాటు చేసి రోడ్లను పక్కాగా తయారు చేయాలన్నారు. ప్రపంచ బ్యాంకు నిధుల ద్వారా నగరంలో చేపడుతున్న 224 కిలో మీటర్ల భూగర్భ కేబుల్ వ్యవస్థను 18 నెలలకు పూర్తి అయ్యే లక్ష్యాలను చేపట్టాల్సి ఉండగా, ఇప్పటికి 83 కిలో మీటర్లు మాత్రమే చేసి వాటికి సంబంధించి కూడా పూర్తి స్థాయిలో ఎటువంటి కనెక్షన్లు, సర్వీస్ పిల్లర్లు వేయకుండా అసంపూర్తిగా వదిలివేయడంతో సంబంధిత అధికారులపై అసంతృప్తి వ్యక్తపరిచారు.

దీనికి సంబంధించి రెండురోజుల్లో నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను తయారు చేసి సమర్పించాలన్నారు. ప్రతీ వారం పనుల పురోగతిని తనిఖీ చేస్తూ సంబంధిత రిపోర్టును అందజేయాలన్నారు.

ఈ సమావేశంలో ట్రాన్స్‌కో అధికారులు, సిజిఎం శరత్ కుమార్, జిఎం చిరంజీవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బోరుమంటున్న జెట్ ఉద్యోగులు

### దిల్లీ, ముంబయిలో శాంతియుత ధర్నా

దిల్లీ: ఆర్థిక సంక్షోభం కారణంగా జెట్ ఎయిర్‌వేస్ సేవలను ఆపేయడంతో ఆ సంస్థ ఉద్యోగులు రోడ్డున పడ్డారు. కొద్ది నెలలుగా జీతాలు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సంక్షోభం కారణంగా బుధవారం రాత్రి నుంచి తాత్కాలికంగా సేవలను నిలిపివేయనున్నట్లు జెట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఆ సంస్థ ఉద్యోగులు దిల్లీ, ముంబయిలో శాంతియుత నిరసన చేపట్టారు. భోజా పూజారి అనే ఉద్యోగి మాట్లాడుతూ.. 26 ఏళ్లుగా ఇదే సంస్థను నమ్ముకుని ఉన్నాను. ఈ సంస్థను స్థాపించినప్పుడు నేను ఇందులో చేరాను. ఇన్నేళ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ తలెత్తలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే మేం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రెండు రోజులుగా నిద్రే లేదు. నేను మా పిల్లలకు ఈ విషయాలన్నీ చెప్పలేదు. ఎందుకంటే వాళ్లు చాలా చిన్న పిల్లలు. కొన్ని రోజుల తర్వాత వారికి తిండి పెట్టడం కూడా కష్టమవుతుందేమోనని భయంగా ఉంది అంటూ బోరున విలపించారు. మరో ఉద్యోగి చైతన్య మాట్లాడుతూ.. దయచేసి మా కుటుంబాలను కాపాడండి. మా ఉద్యోగ ప్రభావం మా పిల్లల మీద పడుతోంది. ఇప్పుడు మేం రోడ్డున పడాల్సి వచ్చింది. నాలుగు నెలలుగా మాకు జీతాల్లేవు. పిల్లల చదువులు, ట్యూషన్ ఫీజులు కట్టడానికి మా దగ్గర డబ్బుల్లేవు అని వాపోయారు. జెట్‌కు నిధులు సమకూర్చే విషయమై సోమవారం నుంచి బ్యాంకర్లు, జెట్




ఎయిర్‌వేస్ ప్రతినిధుల మధ్య సుదీర్ఘ సమావేశాలు జరిగాయి. జెట్ సంస్థ సేవలు నిలిచిపోకుండా కొనసాగేందుకు రూ. 400 కోట్లు అత్యవసర రుణం కావాలని ఆ సంస్థ యాజమాన్యం వారికి తెలిపింది. అయితే అప్పటి వరకు జెట్ యాజమాన్యాన్ని ఊరించిన రుణ దాతలు, బ్యాంకులు చివరి నిమిషంలో చేతులెత్తేశారు. ఒకప్పుడు 123 విమానాలతో దిగ్విజయంగా సేవలందించగా ప్రస్తుతం ఆ సేవలను తాత్కాలికంగా నిలిపేసింది.

## 145 కిలోల బంగారం జప్తు!

- రూ.100 కోట్ల మేర రద్దైన పెద్దనోట్ల మార్పిడి
- ముసద్దీలాల్ జ్యూవెలరీలో ఈడీ సోదాలు




హైదరాబాద్: రద్దైన పెద్ద నోట్లను అక్రమంగా మార్పిడి చేశారన్న ఆరోపణలపై ముసద్దీలాల్ జ్యువెల్లరీ దుకాణాల్లో ఈడీ సోదాలు జరిపింది. హైదరాబాద్, విజయవాడలో ఏకకాలంలో జరిపిన ఈ సోదాల్లో సుమారు రూ. 82 కోట్ల విలువైన 145.89 కిలోల బంగారాన్ని జప్తు చేసింది. పెద్ద నోట్ల రద్దు సమయంలో దొడ్డిదారిన నోట్ల మార్పడికి పాల్పడ్డారనే అభియోగంపై ముసద్దీలాల్ దుకాణాలతో పాటు యజమాని కైలాస్ గుప్తా తదితరుల నివాసాల్లో అధికారులు సోదాలు జరిపారు.

## జగన్ సీఎం కావడం ఖాయం

### బాబు డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారు

### పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను



విజయవాడ : కుట్రలు, కుతంత్రాలతో గెలవాలని ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు డ్రామాలన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను అన్నారు. గురువారమిక్కడ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా తీర్పు తనకు వ్యతిరేకంగా వస్తుందని తెలిసే చంద్రబాబు అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. కోడెల శివప్రసాద్ లాంటి వ్యక్తులను పక్కన పెట్టుకుని.. ఫ్రస్టేషన్లో నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నారన్నారు. చంద్రబాబు జూన్ 8 వరకు నేనే సీఎం అంటూ రివ్యూలు చేస్తున్నారు. అనేక మంది ఉద్యోగులకు మీరు జీతాలు ఇవ్వాలి. ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. మీరేమో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఎలక్షన్ కమిషన్ మీద కూడా నిందలు వేస్తున్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు గవర్నర్ ని కలవడం కూడా తప్పే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు నువ్వు ఎవరిని నమ్ముతావు బాబు అని ఉదయభాను ప్రశ్నించారు. ఇక టీడీపీ ఎమ్మెల్యే బోండా ఉమాకు రోజులు దగ్గర పడ్డాయని, అధికారంలోకి వచ్చాక నీపై అన్ని విధాలుగా విచారణ జరిపిస్తామని హెచ్చరించారు.

**వైఎస్ జగన్ సీఎం అవడం ఖాయం..**

చంద్రబాబు ఇంటికి వెళ్లే రోజు దగ్గర్లోనే ఉందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే రక్షణనిధి అన్నారు. ఐదేళ్లు చంద్రబాబు దుర్మార్గపు పాలన చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు కలలో కూడా వైఎస్ జగన్ కనిపిస్తున్నారు. అక్కా చెల్లెమ్మలు టీడీపీకి ఓటు వేస్తే మీకు ఎందుకు భయం బాబు. కోడెల రిగ్గింగ్ చేస్తుంటే ప్రజలు తిరగబడ్డారు. తిరువూరులో నాపై మంత్రిని పోటీ చేయించారు. అయినా గెలుపు నాదే. ప్రజా తీర్పు మాకే అనుకూలం. వైఎస్ జగన్ సీఎం అవడం ఖాయం. రాజన్న రాజ్యం రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

## ఈ నెల 28న విశాఖ నగరంలో "డాన్సాతాన్"



విశాఖపట్నం: భారతదేశ చరిత్రలో మొట్టమొదటి "డాన్సాతాన్"కు విశాఖ సాగర తీరం వేదిక కాబోతుంది. కేవలం పాశ్చాత్య దేశాలలో జరిగే ఈ కార్యక్రమం విశాఖ నగరంలో ఈ నెల 28వ తేదీన విశ్వప్రియ నుండి మొదలయ్యి వైఎమ్‌సిఏ వరకు కొనసాగుతుంది. ఇటువంటి కార్యక్రమం నగరంలో వీటీమ్ ఆధ్వర్యంలో రూపొందించడంతో నేవీ సైతం అధిక సంఖ్యలో పాల్గొంటారని, ఇలాంటి కార్యక్రమాల వలన విశాఖ పేరు, టూరిజం మరింత పెరుగుతుందని నేవీ కమాండర్ ఆఫ్ స్పోర్ట్స్ అణైమేష్ నగర్ అన్నారు. అనంతరం గోడపత్రిక ఆవిష్కరించిన విశాఖ మొత్తం ఈ కార్యక్రమం గుర్తుంచుకునే విధంగా నిర్వహించాలని వీటీమ్ చైర్మన్ వీరుమామను అభినందించారు.

## ప్రతిపక్షలు సమస్యలు సృష్టిస్తున్నాయి

అమరావతి : ఎన్నికలు ముగిసినప్పటికీ అడ్డగోలుగా అధికార దుర్వినియోగం చేస్తున్న టీడీపీ సర్కార్... ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఆరోపించారు. ఆయన గురువారమిక్కడ మాట్లాడుతూ ప్రతిపక్షమే సమస్యలు సృష్టిస్తూ శాంతిభద్రతలు సరిగా లేవని నిందలు వేస్తున్నారని అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని సొంత కుటుంబ సభ్యులే హత్య చేశారని, కావాలనే లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తున్నారని చినరాజప్ప విమర్శలు గుప్పించారు.

గుంటూరులో స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై వైఎస్సార్ సీపీ శ్రేణులు దౌర్జన్యానికి పాల్పడ్డాయని అన్నారు. వైఎస్ జగన్ ఎప్పుడూ రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలలో సమస్యలు తలెత్తినా టీడీపీ కోసం మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఓటు వేశారని చెప్పుకొచ్చారు.

పోలింగ్ రోజు ఎన్నికల కమిషన్ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ఎన్నికలు కోడ్ అమల్లో ఉన్నా ప్రజల సమస్యలపై సమీక్షలు చేయవచ్చని చినరాజప్ప సమర్థించుకున్నారు. ఇక ఎన్నికల్లో గెలుపు టీడీపీదేనని... మా లెక్కలు మాకున్నాయి...ఖచ్చితంగా 115 నుంచి 120 సీట్లలో గెలుస్తాం. అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఘనంగా జ్యువల్ వన్ వార్షికోత్సవం

### వినియోగదారులకు అక్షయ తృతీయ ఆఫర్లు



విశాఖ సిటీః నగరంలో బంగారు ప్రియులకు అతి తక్కువ ధరలో, ఆకర్షణీయమైన వివిధ మోడళ్లలో బంగారు ఆభరణాలు లెక్కకు మించి ఎక్కువగా లభిస్తాయని వినియోగదారులు పేర్కొన్నారు. ఆశీల్ మెట్ట జంక్షన్ వద్ద నెలకొన్న జ్యువల్ వన్ బంగారు ఆభరణాల విక్రయ సంస్థ తన ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా ఈ వార్షికోత్సవంలో వినియోగదారులే ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం బంగారు ఆభరణాలే కాకుండా ఈ షోరూంలో వెండి, వజ్రాలు, ప్లాటినం తదితర ఆభరణాలు అందరూ మెచ్చే విధంగా వివిధ మోడళ్లలో అతి తక్కువ ధరకు లభ్యమౌతున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక సిల్వర్ ఐటమ్స్ కోసం ప్రత్యేకంగా సిలారా పేరుతో ప్రత్యేక విభాగాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు సంస్థ మేనేజ్‌మెంట్ తెలిపింది. సంస్థ వార్షికోత్సవం మరియు అక్షయ తృతీయ సందర్భంగా బంగారు ఆభరణాలు ప్రతీ గ్రాముపై 100 రూపాయల నుండి 125 వరకు తగ్గింపును ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని రకాల ఆభరణాలపై తరుగులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు వారు తెలిపారు. వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మేనేజ్‌మెంట్ పేర్కొన్నారు.

ఈ వార్షికోత్సవ వేడుకల్లో షోరూం యాజమాన్యంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com